MPEDA

వార్తాలేఖ

సంపుటి 1 సంచిక 7&8 జూలై-ఆగస్టు 2018

పేజీ 03
ప్రపంచ సముద్ర దినోత్సవం వేళ పరిశుభ్రమైన బీచ్ లు

పేజీ 07
స్పేర్ మెష్ కాడ్ ఎండ్ ఫాబ్రికేషన్ పై నైపుణ్యాభివృద్ధి

పేజీ 26
నిషేధిత యాంటి బయోటిక్స్ పై అవగాహన ప్రచారం

ISSN 0245-7059

www.mpeda.gov.in

విషయసూచిక

సంపుటి 1/ సంచిక 7&8 జూలై–ఆగస్టు 2018

03
ప్రపంచ సముద్ర దినోత్సవ వేళ పరిశుభ్ర బీచ్‌లు

05
ప్రపంచ పర్యావరణ మరియు ప్రపంచ సముద్ర దినోత్సవ వేడుకలు

07
స్క్వేర్ మెష్ కాడ్ ఎండ్ ఫాబ్రికేషన్ పై నైపుణ్య అభివృద్ధి

08
సముద్రంలో భద్రతపై అవగాహన కార్యక్రమాలు

15
సముద్రంలో చేపల లభ్యత ముఖ్యాంశాలు

18
మత్స్య ఉత్పత్తులకు అదనపు విలువ కల్పనపై ప్రత్యేక శిక్షణ

19
గిఫ్ట్ కల్చర్ పంట ప్రదర్శన

23
కన్యాకుమారిలో ఆక్వాకల్చర్ సంభావ్యత అన్వేషణ

26
నిషేధిత యాంటి బయోటిక్స్ పై అవగాహన కార్యక్రమం

30
అలంకార చేపల సంతానోత్పత్తి విస్తృతికి అవసరమైన నెట్ వర్క్ అభివృద్ధి కార్యక్రమం ప్రారంభం

36
వేగవంతమైన మత్స్య ఉత్పత్తి సృష్టిపై శిక్షణ కార్యక్రమం

ఎంపెడా

సంపుటి 1 సంచిక 7&8 జులై – ఆగస్టు 2018, వార్తాలేఖ

ఎడిటోరియల్ బోర్డు

టి. దోలా శంకర్, ఐఓఎఫ్ ఎస్
డైరెక్టర్ (ఎం)

బి.శ్రీకుమార్
సెక్రటరీ

పి. అనిల్ కుమార్
జాయింట్ డైరెక్టర్ (ఆక్వా)

కె.వి. ప్రేమ్ దేవ్
డిప్యుటీ డైరెక్టర్ (ఎంపి)

డాక్టర్ టి.ఆర్. జిబిన్ కుమార్
డిప్యుటీ డైరెక్టర్ (ఎంపెడా రత్నగిరి)

ఎడిటర్
డాక్టర్ ఎం.కె. రామ్మోహన్
జాయింట్ డైరెక్టర్ (ఎం)

అసిస్టెంట్ ఎడిటర్
శ్రీమతి కె.ఎం.దివ్యా మోహనన్
సీనియర్ క్లర్క్

ఎడిటోరియల్ సపోర్ట్
బివరల్డ్ కార్పొరేట్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్
166, జవహార్ నగర్, కడవంత్ర కొచ్చి, కేరళం,
ఇండియా 682020, ఫోన్: 04842206666, 2205544
www.bworld.in, life@bworld.in

లేఅవుట్
రాబి యాంబడి

ముద్రణ మరియు ప్రచురణ
శ్రీ. బి.శ్రీకుమార్, సెక్రటరీ
ది మరైన్ ప్రోడక్ట్స్ ఎక్స్ పోర్ట్ డెవలప్ మెంట్ అథారిటీ
(భారత ప్రభుత్వ వాణిజ్యం మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ)
ఎంపడా, హౌస్, పనంపల్లి అవెన్యూ, కొచ్చి – 682036,
ఫోన్: : +91 484 2311979

ప్రచురణ
ఎంపెడా హౌస్, పనంపల్లి అవెన్యూ, కొచ్చి – 682036

ముద్రణ
ప్రింట్ ఎక్స్ ప్రెస్, 44/1469A, ఆశోకా రోడ్, కాలూర్ ,
కొచ్చి 682 017

ఈ సంచికలో

కె.ఎస్. శ్రీనివాస్
ఐఏఎస్, ఛైర్మన్

మిత్రులారా,

2018 ఆగస్టు 13న నేను సముద్ర ఉత్పత్తుల ఎగుమతి అభివృద్ధి మండలి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించానని మీ అందరికీ తెలుసు. ఎగుమతుల పరిమాణం మరియు ఎగుమతి ఆదాయం ప్రతి ఏటా గణనీయంగా పెరుగుతోంది. వాటాదారుల ఉత్సాహం మరియు వారు తీసుకువచ్చిన ఆవిష్కరణలతో సముద్ర ఉత్పత్తుల రంగం వివిధ పార్శ్వాల్లో ప్రకాశవంతంగా ఉందని నేను అర్థం చేసుకున్నాను.

అయినప్పటికీ, ఈ రంగానికి సంబంధించిన ప్రాథమిక అధ్యయనం ద్వారా ఈ రంగం పలు సమస్యలను ఎదుర్కొంటోందని, విశేష వృద్ధికి అవరోధాలుగా అనేక సవాళ్లున్నాయని నేను తెలుసుకున్నాను. వనరుల సుస్థిరతను దెబ్బతీస్తున్న అటువంటి అడ్డంకులను తొలగించడం మరియు ఉత్పత్తి మరియు ప్రాసెసింగ్ లో అత్యుత్తమ విధానాలను అవలంబించడంపై ఎంపెడా దృష్టి పెడుతుంది.

అమెరికా అధికారులు తమ సముద్ర ఉత్పత్తుల ఎగుమతి పర్యవేక్షణ కార్యక్రమాన్ని రొయ్యలకు మరియు ముత్యపు చిప్పలకూ ఈ ఏడాది చివరకు విస్తరిస్తున్నారు. రొయ్యలు... భారత్ నుంచి అమెరికాకు ఎగుమతయ్యే ప్రధానమైన వస్తువు కావడంతో ఈ పరిణామం మనకు అత్యంత ముఖ్యమైనది. ఎస్ఐఎంపీ వాటాదారుల్లో తన సమాచార వ్యాప్తి కార్యకలాపాలను ఎంపెడా విస్తృతం చేసింది.

ఒక వస్తువును మార్కెటింగ్ చేయడంలో ట్రేసిబిలిటీ ఒక ముఖ్య అంశం, ఇది నాణ్యతతో కలిసి కస్టమర్ విశ్వాసం మరియు అంగీకారాన్ని పొందుతుంది. చాలా మార్కెట్లు కనీసం ఉత్పత్తిదారు స్థాయి వరకైనా సరైన గుర్తింపును కోరుకుంటాయి. ఏదేమైనా, అంతిమ నిర్మాతను గుర్తించడం అభివృద్ధి చెందిన మార్కెట్ల యొక్క ధోరణి. యూరోపియన్ యూనియన్
క్యాచ్ సర్టిఫికేషన్ పద్ధతిని 2010లో ప్రవేశపెట్టినప్పటి నుంచి ఈ విధానం గురించి మనకు తెలుసు. ఎస్ఐఎంపీ కింద వ్యవసాయ ఉత్పత్తుల గుర్తింపు అవసరాల పరిధిని అమెరికా ప్రభుత్వం విస్తరించింది.

మన రైతులు, ఎగుమతిదారులు మార్కెట్లలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మారాల్సిన అవసరం ఉంది. మనకు ఇప్పటికే క్యాచ్ సర్టిఫికేషన్ సిస్టమ్ ఉన్నందున, ఎస్ఐఎంపీ కింద వైల్డ్ క్యాచ్ ఐటమ్స్ గుర్తింపు పెద్ద సవాలు కాకపోవచ్చు. అంతేకాకుండా, మన ఎగుమతిదారులు రొయ్యలే కాకుండా ఇతర ఉత్పత్తుల ట్రేసబులిటీ డాటాను తమ అమెరికా మిత్రులకు 2018 జనవరి నుంచి అందిస్తున్నారు. అయితే జనవరి, 2019 నుంచి రొయ్యలను కూడా ఎస్ఐఎంపీ కింద చేర్చినందున, అమెరికా అవసరాలకు తగినట్లుగా క్షేత్రస్థాయివరకూ గుర్తింపును నిర్ధారించాల్సిన అవసరం ఉంది.

ధన్యవాదాలు

ప్రపంచ సముద్ర దినోత్సవ వేళ పరిశుభ్రమైన బీచ్‌లు

ఎర్నాకులంలోని సెయింట్ ఆల్బర్ట్స్ కాలేజీలోని నెట్ ఫిష్ సీ క్లబ్ ఈ ఏడాది సముద్ర దినోత్సవాన్ని వయిపీన్ మరియు ఫోర్ట్ కొచ్చి బీచ్ లను శుభ్రం చేయడం మరియు అవగాహన కార్యక్రమాల నిర్వహణ ద్వారా జరుపుకుంది.

కాలేజీకి చెందిన కన్జర్వేటివ్ రీసెర్చ్ గ్రూప్ కూడా ఇందులో పాలు పంచుకుంది. సిఫ్ నెట్ డైరెక్టర్ ఎ.కె.చౌదరి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జూన్26న కాలేజీలో నిర్వహించిన కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపల్ రెవరెండ్ ఫ్రాన్సిస్ జాన్ క్రిస్టోఫర్ వడెస్సెరీ అధ్యక్షత వహించారు. కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ఎల్. జోసెఫ్, నెట్ ఫిష్ సీఈఓ డాక్టర్ జాయిస్ వి థామస్, స్టేట్ కో ఆర్డినేటర్ ఎన్. కె. సంతోష్, ఫిషరీస్ మరియు ఆక్వాకల్చర్ పరిశోధన విభాగం అధ్యక్షుడు డాక్టర్ అజిత్ థామస్ జాన్ మరియు డాక్టర్ వి.ఎం. బిజాయ్ ఈ కార్యక్రమంలో ప్రసంగించారు. ప్రారంభ కార్యక్రమం తర్వాత సీ క్లబ్ సభ్యులు మరియు సిబ్బంది బీచ్ క్లీన్ చేయడానికి బయలుదేరారు. 40మంది విద్యార్థులు సీ క్లబ్ కు చెందిన నలుగురు ఉపాధ్యాయుల నేతృత్వంలో మధ్యాహ్నం వేళ వయిపీన్ బీచ్ , సాయంత్రం వేళ ఫోర్ట్ కొచ్చి బీచ్ ను శుభ్రం చేయడంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

నెట్ ఫిష్ సీఈఓ మరియు రాష్ట్ర సమన్వయకర్త కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్లాస్టిక్ బాటిల్స్, గ్లాసులు, సాఫ్ట్ డ్రింక్ టిన్స్, చెప్పులు, వలలు, ప్లాస్టిక్ బ్యాగులు వంటి వృథా పదార్థాలు ఓ 30 సంచుల వరకూ బీచ్ ల్లో సేకరించారు. కొచ్చి కార్పొరేషన్ వ్యర్థాల నిర్వహణ కేంద్రానికి వాటిని తరలించారు. ఈ పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న వారికి చేతి గ్లోవ్స్, ఫేస్ మాస్క్స్, మరియు టోపీలు అందించారు.

ఫోకస్ ఏరియా

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సిఫ్ నెట్ డైరెక్టర్ ఎ.కె.చౌదరి

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సిఫ్ నెట్ డైరెక్టర్ ఎ.కె.చౌదరి

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సిఫ్ నెట్ డైరెక్టర్ ఎ.కె.చౌదరి

ఫోర్ట్ కొచ్చి బీచ్ శుభ్రం చేస్తున్న విద్యార్థులు

వయిపిన్ బీచ్ శుభ్రం చేస్తున్న సీక్లబ్ సభ్యులు

కాలేజీకి చెందిన కన్జర్వేటివ్ రీసెర్చ్ గ్రూప్ కూడా ఇందులో పాలు పంచుకుంది. సిఫ్ నెట్ డైరెక్టర్ ఎ.కె.చౌదరి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జూన్26న కాలేజీలో నిర్వహించిన కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపల్ రెవరెండ్ ఫ్రాన్సిస్ జాన్ క్రిస్టోఫర్ వడెస్సెరీ అధ్యక్షత వహించారు. కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ఎల్. జోసెఫ్, నెట్ ఫిష్ సీఈఓ డాక్టర్ జాయిస్ వి థామస్, స్టేట్ కో ఆర్డినేటర్ ఎస్.కె. సంతోష్, ఫిషరీస్ మరియు ఆక్వాకల్చర్ పరిశోధన విభాగం అధ్యక్షుడు డాక్టర్ అజిత్ థామస్ జాన్ మరియు డాక్టర్ వి.ఎం. బిజాయ్ ఈ **కార్యక్రమంలో ప్రసంగించారు.**

ప్రారంభ కార్యక్రమం తర్వాత సీ క్లబ్ సభ్యులు మరియు సిబ్బంది బీచ్ క్లీన్ చేయడానికి బయలుదేరారు. 40మంది విద్యార్థులు సీ క్లబ్ కు చెందిన నలుగురు ఉపాధ్యాయుల నేతృత్వంలో మధ్యాహ్నం వేళ వయిపీన్ బీచ్ , సాయంత్రం వేళ ఫోర్ట్ కొచ్చి బీచ్ ను శుభ్రం చేయడంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

నెట్ ఫిష్ సీఈఓ మరియు రాష్ట్ర సమన్వయకర్త కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్లాస్టిక్ బాటిల్స్, గ్లాసులు, సాఫ్ట్ డ్రింక్ టిన్స్, చెప్పులు, వలలు, ప్లాస్టిక్ బ్యాగులు వంటి వృధా పదార్థాలు ఓ 30 సంచుల వరకూ బీచ్ ల్లో సేకరించారు. కొచ్చి కార్పొరేషన్ వ్యర్థాల నిర్వహణ కేంద్రానికి వాటిని తరలించారు. ఈ పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న వారికి చేతి గ్లోవ్స్, ఫేస్ మాస్క్స్, మరియు టోపీలు అందించారు.

మార్కెటింగ్ న్యూస్

ప్రపంచ పర్యావరణ మరియు ప్రపంచ సముద్ర దినోత్సవ వేడుకలు

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మాట్లాడుతున్న నెట్ ఫిష్ రాష్ట్ర కో–ఆర్డినేటర్, శ్రీమతి సంగీత ఎన్.ఆర్.

జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నెట్ ఫిష్, నీందకారా తీర ప్రాంత పోలీస్ స్టేషన్ మరియు కొల్లాంలోని సుచిత్వ మిషన్, కొల్లాం కార్పొరేషన్ మరియు కొల్లాం ఫోర్ట్ చర్చితో కలసి థంకనస్సెరీ చేపల నౌకాశ్రయాన్ని శుభ్రం చేసింది. ప్లాస్టిక్ కాలుష్యాన్ని ఎదుర్కొందాం పేరిట ఓ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది.

ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మాట్లాడుతున్న నెట్ ఫిష్ రాష్ట్ర సమన్వయకర్త శ్రీమతి ఎన్.ఆర్. సంగీత

కొల్లాంలోని ఎస్.ఎన్ కాలేజీ, టీకేఎం కాలేజీ, పక్కులం హెచ్ ఎస్ఎస్ కు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సహా 300మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కొల్లాం జిల్లా పంచాయత్ వైస్ ప్రెసిడెంట్ ఎస్. వేణుగోపాల్ ఈ నౌకాశ్రయ శుభ్రత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ శుభ్రత కార్యక్రమంలో సేకరించిన ప్లాస్టిక్ వ్యర్థాలను సుచిత్వ సాగరం వారికి

అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అవగాహన తరగతులను కొల్లాం సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డాక్టర్ అరుల్ బి కృష్ణ ప్రారంభించారు. నెట్ ఫిష్ రాష్ట్ర సమన్వయకర్త శ్రీమతి ఎన్.ఆర్. సంగీత కార్యక్రమంలో పాల్గొన్న వారికి కృతజ్ఞతలు తెలిపారు.

సముద్రాల ఆవశ్యకతపై అవగాహన కల్పిస్తూ ప్రపంచవ్యాప్తంగా జూన్ 8న ప్రపంచ సముద్ర దినోత్సవాన్ని పాటించారు. ఆ రోజున నెట్ ఫిష్, నీందకారా తీర పోలీస్ స్టేషన్ మరియు ఆలప్పాడ్ గ్రామ పంచాయతీ ఉమ్మడిగా ఆజిక్కల్ ఫిషింగ్ హార్బర్ శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, కార్మికులు మరియు తీరప్రాంత స్థానికులు ఉత్సాహంగా ఈ పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. సముద్రం మరియు తీర ప్రాంతాలను ప్లాస్టిక్ వ్యర్థాల నుంచి దూరంగా ఉంచాల్సిన ఆవశ్యకతపై అవగాహనను కల్పించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగం పడింది. ఈ కార్యక్రమంలో సేకరించిన ప్లాస్టిక్ వ్యర్థాలను నీందకారాలో ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ వ్యర్థాల కేంద్రానికి పంపారు. ఈ కార్యక్రమానికి ముందు ఆజిక్కల్ బీచ్ లో ర్యాలీ నిర్వహించారు. ఆలప్పాడ్ పంచాయతీ ప్రెసిడెంట్ శ్రీమతి పి.సిలీనా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు..

జూన్ 8న ప్రపంచ సముద్ర దినోత్సవం సందర్భంగా గుజరాత్ లోని మాంగ్రోల్ ఫిషింగ్ హార్బర్ లో 'సుస్థిర చేపల వేట దిశగా అడుగులు' పేరిట సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. మత్స్యకార మంత్రిత్వశాఖ అధికారులు , ఎంపెడా, సీఐఎఫ్ టీ, సీఎంఎఫ్ ఆర్ ఐ, ఫిషరీస్ కాలేజీ మరియు బోట్ అసోసియేషన్స్ అధ్యక్షులు, సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నెట్ ఫిష్ రాష్ట్ర సమన్వయకర్త జిగ్నేష్ విస్సాడియా 'ప్రపంచ సముద్ర దిన' ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపెడా సభ్యులు వెల్జీబాయ్ కె మసానీ
ఎంపెడా అధీకృత సభ్యులు వెల్జీబాయ్ కె మసానీ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 'సముద్రంలో చేపల వేట ప్రస్తుత పరిస్థితి మరియు సుస్థిర చేపల వేట'పై ఫిషరీస్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ జితేష్ సోలంకి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. సీఐఎఫ్ టీ శాస్త్రవేత్త డాక్టర్ ప్రజిత్ కేకే
పిల్ల చేపల సంరక్షణలో స్క్వేర్ మెష్ టెక్నాలజీ ఉపయోగాన్ని వివరించారు. సుస్థిర చేపలవేటలో భాగంగా పిల్ల చేపల వేటను వదిలేయాల్సిన ఆవశ్యకతను వివరించారు.

సుస్థిర చేపల వేటలో భాగంగా చిన్న చేపల సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై భాగస్వాములు తమ అభిప్రాయాలను వివరించారు. పిల్ల చేపల వేటను నిలిపివేస్తామని, 40మిల్లీమీటర్ల క్వాడ్ మెష్ ను అమరుస్తామని మరియు ప్లాస్టిక్ వ్యర్థాలను సముద్రంలోకి పారబోయమని భాగస్వాములంతా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతమయ్యేందుకు సహకరిస్తామని బీఏ యాదవ్ విద్య మరియు గ్రామీణ అభివృద్ధి ఫౌండేషన్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.ఏ. యాదవ్ హామీ ఇచ్చారు.

గుజరాత్‌లో వాటాదారుల కన్సల్టేషన్ భేటీని ప్రారంభిస్తున్న ఎంపెడా అధికార సభ్యులు శ్రీ వెల్ జీ భాయ్ కె. మాసాని

మార్కెటింగ్ న్యూస్

స్క్వేర్ మెష్ కాడ్ ఎండ్ ఫాబ్రికేషన్ పై నైపుణ్య అభివృద్ధి

△ డోలా శంకర్ , ఎంపెడా, డైరెక్టర్ (ఎం), ప్రారంభోపన్యాసం

మత్స్యకారులకు స్క్వేర్ మెష్ తయారీపై నెట్ ఫిష్ రాష్ట్ర కోఆర్డినేటర్ కే.ఏ.నారాయణ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రారంభోత్సవం తర్వాత మంగళూర్ ఫిషరీ కాలేజ్ లో ఫిషరీ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతప్ప.. స్వేర్ మెష్

△ అతిథులతో కార్వార్ శిక్షకులు

గురించి సంక్షిప్తంగా వివరించారు. ఈయన ఈ ప్రోగ్రామ్ రిసోర్స్ పర్సన్ గా కూడా వ్యవహరిస్తున్నారు. పడవ యజమానులు 35 మిల్లీమీటర్ల మందం ఉన్న స్వేర్ మెష్ వలే వాడాలని, అప్పుడే చేపల్ని కాపాడగలమని వివరించారు. సాధారణంగా ఉపయోగించే డైమండ్ వలను కొద్ది మార్పులతో స్వేర్ మెష్ గా మలచవచ్చని చెప్పారు. డైమండ్ వలకు వాడే వస్తువుల్ని కొంచెం కట్ చేసి, తిరిగి అతికించి స్వేర్ మెష్ లాగా తయారుచేయవచ్చు. మొదట ఈ పద్ధతిని రిసోర్స్ పర్సన్ ట్రైనీలకు వివరించారు. తర్వాత ట్రైనీలకు అవసరమైన డైమండ్ ఆకారంలో ఉన్న వలతో పాటు కత్తెర, సూదులు, దారం మొదలైన వస్తువులు ఇచ్చి.. స్వేర్ మెష్ కాడ్ తయారుచేయమన్నారు. వల మార్చిడి తర్వాత పరిశీలించి.. అవసరమైన సలహాలు సూచనలు చేశారు. ట్రైనీల దగ్గర్నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుని పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు.

మునంబంలో శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపెడా డైరెక్టర్ (ఎం), శ్రీ టి. డోలా శంకర్

కార్వార్‌లో శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సీఎంఎఫ్ఆర్ఐ సీనియర్ శాస్త్రవేత్త డా. సెంథిల్ మురుగన్

కార్వార్‌లో అధికారులతో శిక్షణ పొందిన వారు

మెష్ మార్పిడిలో నిమగ్నమైన నెట్ మెండర్‌లు

సముద్రంలో భద్రతపై అవగాహన కార్యక్రమాలు

మత్స్యకారులు అత్యంత నిర్లక్ష్యం వహించే అంశం సముద్రంలో భద్రత. చాలా పడవల్లో అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడుకునే పరికరాలైన లైఫ్ జాకెట్లు, లైఫ్ ఫ్లోట్లు అసలు ఉండవు. ఒకవేళ ఉన్నా చాలా తక్కువగా ఉంటాయి. మత్స్యకారుల్లో భద్రతపై అవగాహన కలిగించడానికి 2018 జూన్ లో నెట్ ఫిష్ ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహించింది.

మత్స్యకారులకు సముద్రంలో భద్రత గురించి చెబుతున్న నెట్ ఫిష్ సీఈవో డాక్టర్ జాయిస్ వీ థామస్

పశ్చిమబెంగాల్ దష్ మిలి, అక్షయ్ నగర్, దేషప్రణ్ రేవుల్లో సముద్రంలో భద్రత, సురక్షిత నౌకా ప్రయాణంపై మూడు శిక్షణ కార్యక్రమాలను.. జూన్ 6,7,14 తేదీల్లో ఏర్పాటు చేశారు. 110 మంది మెకనైజ్డ్ పడవల డ్రైవర్లకు శిక్షణ ఇచ్చారు. ఫ్రిసర్ గంజ్ కోస్ట్ గార్డ్ స్టేషన్ కమాండెంట్ అభిజిత్ గుప్తా దష్ మిలిలో జరిగిన కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రాదేశిక జలాల్లో చేపల వేటకు అవసరమైన చట్టబద్ధ అనుమతుల గురించి వివరించారు. సముద్రపు చేపల పరిరక్షణ, ప్రాణాల్ని కాపాడుకునే పరికరాల గురించి చెప్పారు. దేష్ ప్రాణ్ ఎఫ్ హెచ్ ప్రత్యేక అధికారి పీకే పహరి దేష్ ప్రాణ్ లో శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. చేపల వేట సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల్ని వివరించారు. చేపల వేటకు వాడే బోట్ల రిజిస్ట్రేషన్, లైసెన్స్ తీసుకోవాలనే విషయాలపై రాష్ట్ర కోఆర్డినేటర్ అతాను రాయ్ వివరించారు. వివిధ రకాల ప్రాణాలు కాపాడుకునే పరికరాల వినియోగం, వివిధ సమాచార వ్యవస్థలు, చేపల వేటకు ఉన్న నిబంధనలు, పగలు, రాత్రి సమయాల్లో వేసే వివిధ సిగ్నళ్ల గురించి, సురక్షితంగా ఒడ్డుకి చేరడంపై అవగాహన కలిగించారు. మత్స్యకారులు అందరూ సముద్రంలో సురక్షిత ప్రయాణం, సురక్షితంగా చేపలు పట్టడం ఎలాగో తెలుసుకున్నారు. ప్రాణాలు కాపాడుకునే ప్రాథమిక పరికరాల వినియోగంపై నెట్ ఫిష్ సీఈవో థామస్ క్లాస్ తీసుకున్నారు.

మునంబంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో సురక్షిత సముద్ర ప్రయాణం, వివిధ సమాచార వ్యవస్థల్ని అర్థం చేసుకునే తీరుపై వివరించారు. చేపల వేట కోసం వాడే పడవ యజమానులు, ఆపరేటర్ల కోఆర్డినేషన్ కమిటీ ఛైర్మన్ పీపీ గిరీష్ కూడా హాజరయ్యారు.

మార్కెటింగ్ న్యూస్

సముద్ర భద్రతపై మత్స్యకారులతో మాట్లాడుతున్న నెట్ ఫిష్ సీఈఓ డా. జాయిస్ వి. థామస్

మునంబం యంత్రవాల్కృత మత్స్యబంధ ప్రవర్తక సంఘం అధ్యక్షుడు సుధాస్ థ్యాట్, ఫిషింగ్ బోట్ ఆపరేటర్స్ రిలీఫ్ అసోసియేషన్ అధ్యక్షుడు స్టాన్లీ కూడా ఈ ప్రోగ్రామ్ కు హాజరయ్యారు. చేపలవేట కోసం వాడే బోట్లలో ప్రాణాలు కాపాడుకునే పరికరాల వినియోగం గురించి అవగాహన కల్పించారు. సౌహార్ద చర్యగా 81 లైఫ్ జాకెట్లు కూడా పంపిణీ చేశారు.

తమిళనాడు పూంపుహార్లో జూన్ 29న సముద్రంలో చేపలవేట – భద్రతపై ఎంఎస్ఎస్ఆర్ఎఫ్ తో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మత్స్యకారులకు వ్యక్తిగత భద్రత, పడవ భద్రత, భద్రత పరికరాల వినియోగం, అత్యవసర పరిస్థితిని ఎదుర్కోవడంపై అవగాహన కల్పించారు. ప్రాణాలు కాపాడుకునే పరికరాల అవసరాన్ని గుర్తించిన మత్స్యకారులు.. వాటిని సబ్సిడీ రేట్లకు సరఫరా చేయాలని నెట్ ఫిష్ ను కోరారు.

సముద్ర భద్రతపై మత్స్యకారులతో మాట్లాడుతున్న నెట్ ఫిష్ సీఈఓ డా. జాయిస్ వి. థామస్

డాష్మైల్ లో సముద్ర భద్రతా కార్యక్రమం

మార్కెటింగ్ న్యూస్

జీపీఎస్ వాడకంపై మత్స్యకారులకు అవగాహన

పుడిమడకంలో జీపీఎస్ శిక్షణ కార్యక్రమం

నెట్ ఫిష్, సభ్య ఎన్జీవో డీఎఫ్ వైడబ్ల్యూఏతో కలిసి మత్స్యకారులకు జీపీఎస్ వాడకంపై విశాఖ జిల్లా పుడిమడకలో అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ట్యూనా చేపల వేటకు వాడే బోటు ఆపరేటర్లు, క్రూ మెంబర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

నెట్ ఫిష్ రాష్ట్ర కోఆర్డినేటర్ పి.హనుమంతరావు మత్స్యకారులకు జీపీఎస్ వాడకం, చేపలు ఎక్కువగా ఉండే ప్రదేశాలను గుర్తించడంపై అవగాహన కలిగించారు. చాలా తక్కువ ఇంధనంతో చేపల వేటకు వెళ్లే మరబోట్లలో జీపీఎస్ వినియోగం ఆవశ్యకత గురించి డీఎఫ్ వై డబ్ల్యూఏ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ తవుడు వివరించారు. చేపలు ఎక్కువగా ఉండే ప్రదేశాల్ని గుర్తించడం ద్వారా మత్స్యకారులకు కష్టం తగ్గుతుందని, సమయంతో పాటు ఇంధనం కూడా ఆదా అవుతుందని చెప్పారు. హార్బర్లకు బోట్లు వేగంగా వెనక్కి తిరిగి రావడం వల్ల.. చేపలు కూడా ఫ్రెష్ గా ఉండే అవకాశం ఉంటుందన్నారు.

పూంపుహార్లో జీపీఎస్ శిక్షణ కార్యక్రమం

చేపల వేటకు వెళ్లే పడవల్లో వాడే వివిధ నావిగేషన్ పరికరాల పనితీరును గార్మిన్ కంపెనీ ప్రతినిధి నాగరాజు వివరించారు. ట్యూనా చేపల వేటకు వెళ్లే బోట్ల కోసం ప్రత్యేకంగా తయారుచేసిన జీపీఎస్ పరికరాల వినియోగంపై అవగాహనతో పాటు జీపీఎస్ వాడకంపై శిక్షణ కూడా ఇచ్చారు. మత్స్యకారులు స్వయంగా ఈ పరికరాల్ని వాడటానికి అవకాశం ఇచ్చి.. ఏమైనా సందేహాలు ఉండే తీర్చుకోమన్నారు. చేపలు ఎక్కువగా ఉండే ప్రదేశాల గుర్తింపు, రూట్ మ్యాప్ విషయంలో మత్స్యకారుల సందేహాలు నివృత్తి చేశారు.

తమిళనాడు పుంపుహార్లో జూన్ 28న మరో జీపీఎస్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కొత్త సాంకేతికతపై ఆసక్తి కలిగిన పడవ యజమానులు, ఆపరేటర్లు, పడవలో పనిచేసే కార్మికులు, మత్స్యకారులు 30 మంది వరకూ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఎంఎస్ఎస్ఆర్ఎఫ్ అనే ఎన్జీవో భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం ఏర్పాటైంది.

ట్రైనీలకు జీపీఎస్ పరికరాలపై అవగాహనతో పాటు.. వాటిని ఎలా వాడాలో కూడా శిక్షణ ఇచ్చారు. జీపీఎస్ వాడకంతో చేపల వేట సులవవుతుందని, చేపల కోసం వెతికే సమయం ఆదా అవుతుందని, డీజిల్ వాడకం తగ్గుతుందని, తద్వారా కాలుష్యం కూడా తగ్గుతుందని వివరించారు.

దేశంలో జూన్ 2018లో వివిధ రేవుల్లో పట్టుకున్న సముద్రపు చేపలు

కేఏ నారాయణ, వీవీ అఫ్సల్ , ఎన్జే నీతు మరియు జాయిస్ వీ థామస్   నెట్ ఫిష్ – ఎంపెడా

సముద్రపు చేపలు పట్టడంతో దేశంలో తిరోగమనం ఉంది. 2018తో పోలిస్తే.. 2017లో సముద్రపు చేపలు 5.6 శాతం ఎక్కువగా దొరికాయి. సీఎంఎఫ్ఆర్ఐ ఈ నివేదిక విడుదల చేసింది. 2018లో దేశంలో దొరికిన సముద్రపు చేపలు 3.83 మిలియన్ టన్నులు. ఎంపెడా క్యాచ్ సర్టిఫికేషన్ కు వీలుగా నెట్ ఫిష్ ఎప్పటికప్పుడు దేశంలోని ప్రధాన రేవుల్లో దొరికిన సముద్రపు చేపల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేస్తోంది. 2018 జూన్ లో దొరికిన సముద్రపు చేపల పరిమాణం, ప్రధాన రేవుల్లో పడవల రాకపై నివేదిక ఇది. దేశంలోని ప్రధాన రేవుల్లో నియమించబడ్డ డేటా కలెక్టర్లు సదరు రేవుల్లోకి వచ్చిన సముద్రపు చేపల పరిమాణం, పడవల రాకపోకల్ని రోజువారీ పద్ధతిన లెక్కగట్టారు. ప్రాథమిక సమాచారాన్ని విశ్లేషించిన తర్వాత వివిధ రేవుల్లోకి వచ్చిన వివిధ రకాల చేపల వివరాలను సుమారుగా పొందుపరిచారు. పడవ పేరు, రిజిస్ట్రేషన్ నంబరుతో పాటు అది ఎలాంటి పడవ అనే విషయాన్ని కూడా రికార్డు చేశారు. ఇలా సేకరించిన సమాచారాన్ని ఎంఎస్ ఆఫీస్ టూల్స్ ను ఉపయోగించి చేప జాతి వారీగా, ప్రాంతాల వారీగా, రాష్ట్రాల వారీగా, రేవుల వారీగా అంచనాలు సిద్ధం చేశారు. ఈ నివేదిక కోసం ఆ సమయంలో 30 ప్రధాన రేవుల నుంచి సేకరించిన సమాచారాన్ని విశ్లేషించారు.

పట్టిక 1. డేటా సేకరణ కోసం ఎంపిక చేసిన నౌకాశ్రయాలు మరియు ల్యాండింగ్ సెంటర్‌లు

క్రమ సంఖ్య	రాష్ట్రం	రేవు
1	కేరళ	బేపోర్
2	కేరళ	పుతియప్ప
3	కేరళ	తొప్పుంపాడి
4	కేరళ	మునంబం
5	కేరళ	తొట్టపల్లి
6	కేరళ	కాయంకులం
7	కేరళ	వినింజం
8	మహారాష్ట్ర	హర్నే
9	గుజరాత్	గుజరాత్
10	గుజరాత్	మాల్వే
11	గుజరాత్	గంగోలి
12	బెంగాల్	దిఘు(సంకర్ పూర్)
13	బెంగాల్	దేష్ ప్రాణ్
14	బెంగాల్	నమ్ ఖానా
15	బెంగాల్	సుల్తాన్ పూర్
16	బెంగాల్	కాక్ ద్వీప్
17	బెంగాల్	రాయిడిగి
18	ఒడిషా	పారాదీప్
19	ఒడిషా	బలరామ్ గాడీ
20	ఒడిషా	బాబల్ పూర్
2	డిషా	ధమరా
22	తమిళనాడు	చెన్నై
23	తమిళనాడు	పజైవార్
24	తమిళనాడు	నాగపట్టణం
25	తమిళనాడు	ట్యుటికోరన్
26	తమిళనాడు	కడలూర్
27	తమిళనాడు	మండపం
28	తమిళనాడు	పాండిచ్చేరి
29	తమిళనాడు	కరైకల్
30	తమిళనాడు	చిన్న ముట్టోమ్

వివిధ రేవులకు చేరిన చేప జాతులపై విశ్లేషణ

దేశంలోని 30 ప్రధాన రేవుల నుంచి సేకరించిన సమాచారం ప్రకారం.. 2018 జూన్ లో వచ్చిన చేపల పరిమాణం 11,619.06 టన్నులు. వీటిలో పెలాజిక్ ఫిన్ ఫిషెస్ 38 శాతం ఉన్నాయి. వీటి పరిమాణం 4,439.45 టన్నులు. 25 శాతం డెమర్సల్ ఫిన్ ఫిషెస్ ఉన్నాయి. వీటి పరిమాణం 2889.96 టన్నులు. 37 శాతం షెల్ ఫిష్ లు కాగా.. వీటి పరిమాణం 4289.65 టన్నులు. మొత్తం మీద పెలాజిక్ ఫిన్ ఫిషెస్ సంఖ్య ఎక్కువగా ఉంది.

ఫోకస్ ఏరియా



చిత్రం 1. జూన్ 2018లో విభాగాల వారీగా చేపల దిగుబడి



చిత్రం 2. జూన్ 2018లో దిగుబడి అయిన ప్రధాన మత్స్య సంపద

మొత్తం 94 రకాల మత్స్య సంపద దొరికింది. పూవలన్ ష్రింప్, క్రోకర్, కటిల్ ఫిష్, ఇండియన్ మెకెరల్, ఆనకోవీ తొలి ఐదు స్థానాల్లో ఉన్నాయి. ఈ ఐదు రకాల మత్స్య సంపద పరిమాణమే 34 శాతం. మిగతా వాటిలో సముద్రపు నత్త, బోంబే డక్, స్క్విడ్, ఇండియన్ ఆయిల్ సార్డెన్ ఉన్నాయి. వీటిలో ఒక్కో రకం పరిమాణం నాలుగు శాతంగా ఉంది. ఈ నెలలో అతి తక్కువ దిగుబడి వచ్చింది రాక్ లోబ్‌స్టర్, కేవలం 0.08 టన్నులు మాత్రమే.

2018 జూన్ లో వివిధ రకాల మత్స్యసంపద రెండో పట్టికలో ఇవ్వడం జరిగింది. పెలాజిక్ ఫిన్ ఫిషెస్ లో ఆన్కోవీస్, ఇండియన్ మెకెరల్, బోంబే డక్ లు ఉండగా.. డెమర్సల్ ఫిన్ ఫిషెస్ లో క్రోకర్, పామ్ ఫ్రెట్, క్యాట్ ఫిష్ ఉన్నాయి. షెల్ ఫిష్ లో మొలస్క్, క్రూస్టాసియన్లు, పెనైడ్ ష్రింప్ 55 శాతం వరకూ ఉన్నాయి.

జూన్ 2018లో వివిధ రకాల మత్స్య సంపద పరిమాణం

ఫిషరీ ఐటమ్	పరిమాణం	శాతం
పెలాజిక్ ఫిన్ ఫిష్		
ఆన్కోవీస్	760.11 టన్నులు	6.54
ఇండియన్ మెకెరల్	638.97 టన్నులు	5.50
బోంబే డక్	517.61 టన్నులు	4.45
ఇండియన్ ఆయిల్ శార్డెన్	484.14 టన్నులు	4.17
రిబ్బన్ ఫిష్	381.58 టన్నులు	3.28
స్కాడ్	363.63 టన్నులు	3.13
ట్యూనా	328.19 టన్నులు	2.82
హిల్సా	226.57 టన్నులు	1.95
త్రెవాలీ	105.34 టన్నులు	0.91
సీర్ ఫిష్	91.74టన్నులు	0.79
బారాకుడా	74.37 టన్నులు	0.64
డాల్ఫిన్ ఫిష్	69.35 టన్నులు	0.60
లెస్సర్ సార్డెన్స్	67.11 టన్నులు	0.58
లెదర్ జాకెట్	59.62 టన్నులు	0.51
ఓరియంటల్ బోనిటో	58.20 టన్నులు	0.50
హెర్రింగ్స్	47.66 టన్నులు	0.41
సెయిల్ ఫిష్	40.00 టన్నులు	0.34
సిల్వర్ సిల్లాగో	30.65 టన్నులు	0.26
ముల్లెట్	30.00 టన్నులు	0.26
మార్లిన్	19.90 టన్నులు	0.17
హార్స్ మెకెరల్	12.30 టన్నులు	0.11
ఇండియన్ సాల్మన్	12.28 టన్నులు	0.11
క్వీన్ ఫిష్	10.55 టన్నులు	0.09
సీబాస్	4.80 టన్నులు	0.04
కోబియా	3.40 టన్నులు	0.03
ఇండియన్ త్రెడ్ ఫిష్	1.60 టన్నులు	0.01
మొత్తం	4439.45 టన్నులు	38.21
డిమర్సల్ ఫిష్		
క్రోకర్	742.06 టన్నులు	6.39
పోమ్ ఫ్రెట్స్	445.25 టన్నులు	3.83
క్యాట్ ఫిష్	394.63 టన్నులు	3.40
జపనీస్ త్రెడ్ ఫిన్ బ్రీమ్	338.13 టన్నులు	2.91
స్నాపర్	262.27 టన్నులు	2.26
లిజార్డ్ ఫిష్	166.20 టన్నులు	1.43

ఫోకస్ ఏరియా

ఫిల్ చేయండి..

సోల్ ఫిష్	163.83 టన్నులు	1.41
పోనీ ఫిషెస్	70.80 టన్నులు	0.61
ఈల్	55.15 టన్నులు	0.47
బుల్స్ ఐ	51.66 టన్నులు	0.44
గోట్ ఫిష్	47.97 టన్నులు	0.41
రేస్	41.27 టన్నులు	0.36
రీఫ్ కాడ్	33.49 టన్నులు	0.29
మూన్ ఫిష్	22.29 టన్నులు	0.19
ఎంపరర్ బ్రీమ్	17.32 టన్నులు	0.15
విప్ ఫిన్ సిల్వర్ బడ్డీ	11.65 టన్నులు	0.10
ఇండియన్ హాలి బట్	8.49 టన్నులు	0.07
ప్యారట్ ఫిష్	7.86 టన్నులు	0.07
లాంగ్ స్పైన్ సీ బ్రూమ్	6.10 టన్నులు	0.05
స్పైన్ ఫుట్	1.40 టన్నులు	0.01
ఫైల్ ఫిష్	1.10 టన్నులు	0.01
ట్రిగ్గర్ ఫిష్	0.05 టన్నులు	0.00
గిటార్ ఫిష్	0.03 టన్నులు	0.00
ఎల్లో ఫిన్ సీ బ్రూమ్	0.25 టన్నులు	0.00
మొత్తం	2889.96 టన్నులు	24.87
షెల్ ఫిష్		
పినైడ్ ష్రింప్	2378.89 టన్నులు	20.47
నాన్ పినైడ్ ష్రింప్	9.20 టన్నులు	0.08
సీ క్రాబ్	525.99 టన్నులు	4.53
మడ్ క్రాబ్	2.86 టన్నులు	0.02
లోబ్ స్టర్	2.28 టన్నులు	0.02
కటిల్ ఫిష్	676.67 టన్నులు	5.82
ఆక్టోపస్	193.14 టన్నులు	1.66
స్క్విడ్	500.64 టన్నులు	4.31
మొత్తం	4289.65 టన్నులు	36.92
అన్నీ కలిపి	11619.06 టన్నులు	100.00

జూన్ 2018లో సౌత్ వెస్ట్ కోస్ట్ నుంచి కేరళలోని ప్రధానమైన 7 రేవుల నుంచి మత్స్య సంపద గణాంకాలు నమోదయ్యాయి. వీటి పరిమాణం 4044.31 టన్నులు. నార్త్ వెస్ట్ కోస్ట్ లో మహారాష్ట్రలోని ఒకటి, గుజరాత్ లోని మూడు రేవుల నుంచి 644.98 టన్నుల మత్స్య సంపద వచ్చింది. సౌత్ ఈస్ట్ కోస్ట్ లో తమిళనాడులోని 9 రేవుల నుంచి 2180.38 టన్నుల దిగుబడి వచ్చింది. నార్త్ వెస్ట్ కోస్ట్ లో బెంగాల్లోని ఆరు, ఒడిషాలోని నాలుగు రేవుల నుంచి 4749.40 టన్నుల దిగుబడి వచ్చింది.



చిత్రం 3. జూన్ 2018లో ప్రాంతాల వారీగా దిగుబడి రికార్డులు

మత్స్య సంపద	పరిమాణం	శాతం
నైరుతి		
పూవలన్ ష్రింప్	1175.56 టన్నులు	29.07
ఆంకోవీ	444.48 టన్నులు	10.99
ఇండియన్ మెకెరల్	358.35 టన్నులు	8.86
ఇండియన్ ఆయిల్ సార్డెన్	228.40 టన్నులు	5.65
లేయింగ్ స్క్విడ్	223.10 టన్నులు	5.52
వాయువ్యం		
రిబ్బన్ ఫిష్	127.35 టన్నులు	19.74
ఇండియన్ మెకెరల్	121.60 టన్నులు	18.85
క్యాట్ ఫిష్	99.90 టన్నులు	15.49
క్రోకర్	61.70 టన్నులు	9.57
స్క్విడ్	35.50 టన్నులు	5.50

ఫోకస్ ఏరియా

ప్రతి ప్రాంతంలో దొరికిన ఐదు ప్రధాన మత్స్య సంపద వివరాలు

మత్స్య సంపద	పరిమాణం	శాతం
ఆగ్నేయం		
పూవలన్ ష్రింప్	1175.56 టన్నులు	29.07
ఆంకోవీ	444.48 టన్నులు	10.99
ఇండియన్ మెకెరల్	358.35 టన్నులు	8.86
ఇండియన్ ఆయిల్ సార్డైన్	228.40 టన్నులు	5.65
లేయింగ్ స్కాడ్	223.10 టన్నులు	5.52
ఈశాన్యం		
రిబ్బన్ ఫిష్	127.35 టన్నులు	19.74
ఇండియన్ మెకెరల్	121.60 టన్నులు	18.85
క్యాట్ ఫిష్	99.90 టన్నులు	15.49
క్రోకర్	61.70 టన్నులు	9.57
స్క్విడ్	35.50 టన్నులు	5.50
సౌత్ ఈస్ట్		
కటిల్ ఫిష్	433.44 టన్నులు	19.88
స్క్విడ్	191.85 టన్నులు	8.80
ఇండియన్ ఆయిల్ సార్డైన్	117.45 టన్నులు	5.39
ఇండియన్ మెకెరల్	111.17 టన్నులు	5.10
ఇండియన్ స్కాడ్	98.08 టన్నులు	4.50
నార్త్ ఈస్ట్		
బాంబే డక్	505.75 టన్నులు	10.65
క్రోకర్	402.10 టన్నులు	8.47
సీ క్రాబ్	285.90 టన్నులు	6.02
క్రోకర్	247.63 టన్నులు	5.21
హిల్సా	217.97 టన్నులు	4.59

జూన్ 2018లో అన్ని రాష్ట్రాల కంటే కేరళలో ఎక్కువగా సముద్రపు చేపలు ఎక్కువగా దొరికాయి. మొత్తం దేశంలో 35 శాతం రాగా.. 4044.31 టన్నులు వచ్చాయి. కేరళ తర్వాత పశ్చిమ బెంగాల్లో 31 శాతం సముద్రపు చేపలు దొరికాయి. వీటి పరిమాణం 3548.55 టన్నులు. కర్ణాటక, గోవాలో చేపలవేటపై నిషేధం కారణంగా ఎలాంటి గణాంకాలు నమోదు కాలేదు. ఆంధ్రప్రదేశ్ చేపలవేటపై నిషేధం ఎత్తేయడానికి నిరసనగా మత్స్యకారులు సమ్మెలోకి వెళ్లడంతో.. ఇక్కడా ఎలాంటి గణాంకాలు నమోదు కాలేదు.

చిత్రం 4. జూన్ 2018లో రాష్ట్రాల వారీగా ప్రధాన మత్స్య సంపద (టన్నులలో)



టేబుల్ 4. జూన్ 2018లో వివిధ రాష్ట్రాల్లో దొరికిన ప్రధాన మత్స్య సంపద

మత్స్య సంపద	పరిమాణం	శాతం
కేరళ		
పూవలన్ ష్రింప్	1175.56 టన్నులు	29.07
ఆంకోవీ	444.48 టన్నులు	10.99
ఇండియన్ మెకెరల్	358.35 టన్నులు	8.86
ఇండియన్ ఆయిల్ సార్డైన్	228.40 టన్నులు	5.65
లయంగ్ స్క్విడ్	223.10 టన్నులు	5.52
మహారాష్ట్ర		
స్క్విడ్	5.60 టన్నులు	25.23
కరిక్కాడి ష్రింప్	2.50 టన్నులు	11.26
స్క్విడ్	2.20 టన్నులు	9.91
వైట్ సార్డైన్	2.00 టన్నులు	9.01
పింక్ ష్రింప్	1.80 టన్నులు	8.11
గుజరాత్		
రిబ్బన్ ఫిష్	127.35 టన్నులు	20.45
ఇండియన్ మెకెరల్	121.60 టన్నులు	19.53
క్యాట్ ఫిష్	99.90 టన్నులు	16.04
క్రోకర్	61.70 టన్నులు	9.91
స్క్విడ్	35.50 టన్నులు	5.70
తమిళనాడు		
కటిల్ ఫిష్	433.44 టన్నులు	19.88
స్క్విడ్	191.85 టన్నులు	8.80
ఇండియన్ ఆయిల్ సార్డైన్	117.45 టన్నులు	5.39
ఇండియన్ మెకెరల్	111.17 టన్నులు	5.10
ఇండియన్ స్క్విడ్	98.08 టన్నులు	4.50
ఒడిషా		
క్రోకర్	247.63 టన్నులు	20.62
క్యాట్ ఫిష్	124.13 టన్నులు	10.34
కరిక్కాడి ష్రింప్	122.78 టన్నులు	10.22

సీక్రాబ్	113.35 టన్నులు	9.44
బ్రౌన్ ష్రింప్	77.46 టన్నులు	6.45
వెస్ట్ బెంగాల్		
బాంబే డక్	505.75 టన్నులు	14.25
క్రోకర్	402.10 టన్నులు	11.33
సీక్రాబ్	285.90 టన్నులు	8.06
హిల్సా	217.97 టన్నులు	6.14
సిల్వర్ పాంఫ్రెట్	184.42 టన్నులు	5.20

పటం 5,6 లో దేశంలో తూర్పు, పశ్చిమ తీరాల్లో 30 ప్రధాన రేవుల్లో మత్స్య సంపద దిగుబడి ఇలా ఉంది. కాయంకులం రేవులో 16 శాతం, 1909.00 టన్నుల దిగుబడి నమోదైంది. తర్వాత దేష్ ప్రాణ్ రేవులో 15 శాతం, 1726.53 టన్నుల దిగుబడి వచ్చింది. ట్యుటికోరన్ రేవులో అతి తక్కువగా కేవలం 17.84 టన్నుల దిగుబడి వచ్చింది.

టేబుల్ 4. జూన్ 2018లో వివిధ రాష్ట్రాల్లో దొరికిన ప్రధాన మత్స్య సంపద



నౌకాశ్రయాల వారీగా దిగుబడులు

చిత్రం 6. జూన్ 2018లో పశ్చిమ తీరంలో నౌకాశ్రయాల వారీగా దిగుబడులు (టన్నులలో)

చిత్రం 6. జూన్ 2018లో పశ్చిమ తీరంలో నౌకాశ్రయాల వారీగా దిగుబడులు (టన్నులలో) జూన్ 2018లో మొత్తం 6,564 బోట్లు చేపల వేటకు వెళ్లినట్టు రికార్డైంది. వీటిలో అత్యధికంగా దేష్ ప్రాణ్ రేవులో 561 నమోదయ్యాయి. తర్వాత పోర్ బందర్ లో 503 బోట్లు నమోదయ్యాయి. చేపల వేటకు వెళ్లి విజయవంతంగా తిరిగొచ్చిన పడవల్లో 70 శాతం నాటు పడవలు కాగా.. మిగతావి మర బోట్లు. సంప్రదాయ బోట్లు కూడా వీటిలో ఉన్నాయి.

పోలిక, విశ్లేషణ

జూన్ 2018 చేపల దిగుబడికి.. మిగతా నెలలకు పోలిక కింద పట్టికలో ఇవ్వబడినది. గత నెలతో పోలిస్తే జూన్ నెలలో దిగుబడి తగ్గింది. దీనికి ప్రధాన కారణం తూర్పు, పశ్చిమ తీరాల్లో ఈ సమయంలో చేపల వేటపై నిషేధం ఉండటమే. అయితే షెల్ ఫిష్ దిగుబడి మొత్తం జూన్ లో 37 శాతం పెరిగి పెలాజిక్ ఫిష్ తర్వాత రెండో స్థానంలో నిలిచింది. అయితే పెలాజిక్ ఫిన్ ఫిష్ దిగుబడి బాగున్నా.. గత నెలతో పోలిస్తే కాస్త తగ్గింది. డిమర్సల్ ఫిన్ ఫిష్ దిగుబడి అయితే ఏకంగా పది శాతం తగ్గిపోయింది.

జూన్ 2018లో మొదటిసారి పూవలన్ ష్రింప్ అత్యధిక దిగుబడి వచ్చింది. కేరళలో అత్యధిక పడవలు చేపలవేటకు వెళ్లగా.. కర్ణాటకలో చేపల వేటపై నిషేధం కారణంగా ఏమీ వెళ్లలేదు. కాయంకులం రేవులో అత్యధికంగా మత్స్య సంపద దిగుబడి వచ్చింది. గత నెలతో పోలిస్తే జూన్ లో చేపల వేటకు వెళ్లిన పడవల సంఖ్య గణనీయంగా తగ్గింది.

జూన్ 2018లో దేశంలో 30 ప్రధాన రేవుల నుంచి 11,619.06 టన్నుల మత్స్య సంపద దిగుబడి వచ్చింది. డిమర్సల్ ఫిన్ ఫిష్ కంటే పెలాజిక్ ఫిన్ ఫిష్, షెల్ ఫిష్ పరిమాణం ఎక్కువగా ఉంది. ఈ నెలలో పూవలన్ ష్రింప్ దిగుబడి ఎక్కువగా వచ్చింది. తూర్పు తీరంలోనే 60 శాతం మత్స్య సంపద లభించినా.. చేపల వేటకు వెళ్లిన పడవల్లో అత్యధికం పశ్చిమ తీరంలోని కేరళ నుంచే వెళ్లాయి. అలాగే అత్యధిక దిగుబడి సాధించిన కాయంకులం రేవు కూడా కేరళకు చెందినదే. పశ్చిమ బెంగాల్ లోని దేష్ ప్రాణ్ రేవులో అత్యధిక పడవలు నమోదయ్యాయి.

ఆక్వాకల్చర్ సీన్

మత్స్య ఉత్పత్తులకు అదనపు విలువ కల్పనపై ప్రత్యేక శిక్షణ

సిద్ధం చేసిన ఫిష్ కట్‌లెట్స్ మరియు ఫిష్ బాల్స్‌తో శిక్షణ పొందేవారు

నెట్‌ఫిష్, ఎన్‌జీఓ సభ్య సంస్థ డిస్ట్రిక్ట్ ఫిషర్‌మెన్స్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ (DFYWA) భాగస్వామ్యంతో, జూన్ 29న విశాఖపట్నంలోని మంగమ్మవారి పేటలో మహిళా మత్స్య కార్మికులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించింది.

ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశ్యం ఏమిటంటే "మత్స్య ఉత్పత్తులకు అదనపు విలువ అందించడం". క్రియా శీలకంగా ఉండే మహిళా మత్స్య కార్మికులు, చిన్న తరహా మత్స్య ఉత్పత్తుల సొసైటీ సభ్యులు అయిన మత్స్య వర్తకులు ఈ కార్యక్రమంలో లబ్ధిదారులుగా ఉన్నారు.

డీఎఫ్‌వైడబ్ల్యూఏ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీ అర్జీల దాసు, నెట్‌ఫిష్‌కు రాష్ట్ర కో-ఆర్డినేటర్ అయిన శ్రీ పి. హనుమంతరావు గార్లు, ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న వారికి మార్కెట్‌లో డిమాండ్ అధికంగా ఉండే రెడీ-టు-ఈట్ మత్స్య ఉత్పత్తులను తయారు చేయడంపై వివరించారు.

ఇలాంటి ఉత్పత్తులు తయారు చేసేటప్పుడు పరిశుభ్రత మరియు పారిశుధ్యం యొక్క ప్రాముఖ్యతను ఎంపెడా విశాఖపట్నం, రీజనల్ డివిజన్ డిప్యూటీ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీ ఎం. షాజీ వివరించారు. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో రెడీ-టు-ఈట్ ఫిషరీ ప్రొడక్టులకు ఉన్న అధిక డిమాండ్‌ను ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి వివరించిన ఆయన, ఈ ఉత్పత్తులకు మంగమ్మవారి పేట ఫిషరీ ప్రొడక్ట్స్‌గా బ్రాండ్ పేరుపై పేరు పెట్టి ప్రమోట్ చేసుకోవాలని సూచించారు.

ఉత్పత్తులను సిద్ధం చేయడంలో నిమగ్నమైన శిక్షణ పొందేవారు

పరిచయ సెషన్ తరువాత, వివిధ తయారీ పదార్థాలు, వాటిని ఎంతమేరకు ఉపయోగించాలనే అంశంతో పాటు, ఫిష్ కట్‌లెట్స్ మరియు ఫిష్ బాల్స్ తయారీ విధానాన్ని శిక్షణ పొందేవారికి చూపించి వివరించారు.

ఆ తరువాత, అత్యంత చురుకుగా ఈ ప్రక్రియలో పాల్గొన్న మహిళా మత్స్యకార్మికులు తాము తయారు చేసిన తుది ఉత్పత్తులను చూపించారు. ముడి పదార్థాలకు అయ్యే ఖర్చు మరియు తుది ఉత్పత్తులకు మార్కెట్‌లో ఉన్న ధరలను వివరించి, వీటి ద్వారా వచ్చే ఆర్థిక ప్రయోజనాలను కూడా శిక్షణ పొందేవారికి తెలియజేశారు.

ఆక్వాకల్చర్ సీన్

గిఫ్ట్ కల్చర్ ద్వారా చేపల వేట..

ప్రదర్శన క్షేత్రంలోని రైతు బిస్వాల్ తో యు.సి. మొహాపాత్ర, డిప్యూటీ డైరెక్టర్, ఆర్టీ భుబనేశ్వర్ మరియు ఇతర అధికారులు ఎంపెడా ప్రదర్శన కార్యక్రమంలో భాగంగా పెంచిన తిలాపియాను బహుమతిగా అందుకున్న దృశ్యం

ప్రదర్శన క్షేత్రంలోని రైతు బిస్వాల్ తో యు.సి. మొహాపాత్ర, డిప్యూటీ డైరెక్టర్, ఆర్జీ భుబనేశ్వర్ మరియు ఇతర అధికారులు ఎంపెడా ప్రదర్శన కార్యక్రమంలో భాగంగా పెంచిన తిలాపియాను బహుమతిగా అందుకున్న దృశ్యం

చేపల రైతులకు ఈ కల్చర్ లో ఉన్న సౌకర్యాలు చాలా బాగున్నాయి. చేపల సరఫరాకు మల్టిప్లికేషన్ యూనిట్లకు ఈ కల్చర్ బాగా ఉపయోగపడుతుంది. ఈ కల్చర్ ను ప్రధానంగా గ్లోబల్ ఫిష్ జయంతి రోహుకు ఉపయోగపడుతుందని భువనేశ్వర్ సీఐఎఫ్ఏ తేల్చింది. ఎందుకంటే రోహుకు ఎగుమతి డిమాండ్ ఎక్కువగా ఉంది. అందుకే చేపల రైతులు రోహును వాణిజ్య అవసరాల కోసం పెంచవచ్చు. ఒడిషాలో వివిధ జిల్లాలోని 36 మంచినీటి కుంటల్లో రోహును పెంచుతున్నారు. దీనికి సీడ్ ను గిఫ్ట్ కల్చర్ ను ప్రోత్సహించడంలో భాగంగా ఆర్జీసీఏ సరఫరా చేస్తోంది. ఎంపెడా భువనేశ్వర్ రీజినల్ డివిజన్ తో కలిసి ఒడిషా సర్కారు అతి పెద్ద డిమాన్ స్ట్రేషన్ కార్యక్రమాన్ని కూడా నిర్వహించింది. ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో డిమాన్ స్ట్రేషన్ క్రాప్ బిశ్వాల్ ను ఎంపెడా ఆర్ అండ్ డీ విభాగం గాంధీ ఆక్వాకల్చర్ సెంటర్లో మరింత అభివృద్ధి చేయడానికి వాల్డ్ ఫిష్ ను కన్సల్టెంట్ గా నియమించుకుంది.

జగత్ సింగ్ పూర్ జిల్లా తులంగ్ గ్రామానికి చెందిన సౌరవ్ కుమార్ బిస్వాల్ పొలంలో విజయవంతంగా మొదటి పంట దిగుబడి రావడంతో.. బయో సెక్యూరిటీ చర్యలు తీసుకున్నారు. క్రాబ్, క్యాటిల్, బర్డ్ ఫెన్సింగ్ ఏర్పాటు తర్వాత రెండో పంట కూడా చేతికొచ్చింది. స్కీమ్ గైడ్ లైన్స్ ప్రకారం 2017-18లో వన్ హెచ్ పీ కెపాసిటీ ఉన్న ప్యాడిల్ వీల్ ఏరేటర్స్ ఉండే కుంట తయారుచేశారు. ఈ ఏరేటర్స్ ను కుంటలో సరైన చోట ఫిక్స్ చేశారు. రైతు సౌరవ్ కుమార్ బిశ్వాల్ కు కుంటలో గిఫ్ట్ కల్చర్ చేయడానికి ఒడిషా సర్కారు అనుమతిచ్చింది. నీటిని ఫిషరీస్ డిపార్ట్ మెంట్.. డిమాన్ స్ట్రేషన్ కుంట పక్కనే ఉన్న కాలువ ద్వారా అందించారు. ఫెన్సింగ్ వేయడానికి ముందే పొలంలో గడ్డి కోసేసి.. డ్రస్సింగ్ చేశారు.

అదనపు మౌలిక సదుపాయాలు, పాండ్ తయారీ

బిస్వాల్ కు చెందిన మంచినీటి చేపల కుంటకు పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించారు. మొత్తం 6.8 ఎకరాల పొలంలో 8 హ్యాపస్ ఉంచారు. ఈ పొలం జగత్ సింగ్ జిల్లా కేంద్రం నుంచి 30 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఒక కుంట తయారీ తర్వాత దాన్ని నీటితో నింపడం, మళ్లీ రెండో కుంట తయారుచేయడం.. ఇలా ఐడియల్ కండిషన్స్ మెయింటైన్ చేసి.. డిమాన్ స్ట్రేషన్ ప్రోగ్రామ్ కు రెడీ చేశారు. దాణా నిల్వ కు కూడా కుంటలో ఏర్పాట్లున్నాయి. మంచి రహదారి సౌకర్యం ఉండేలా, విద్యుదీకరణ లాంటి పనులు కూడా పూర్తిచేశారు. నీటి కోసం 25 కేవీఏ ట్రాన్స్ ఫార్మర్ తో పాటు ఒక 7.5 కేవీఏ డీజీ సెట్, ఏరేటర్స్ తో పాటు నాణ్యాను నిరంతరం పర్యవేక్షించే ఏర్పాట్లు కూడా చేశారు. దీనికి తోడు రైతు బిస్వాల్ కు ఈ విషయంలో మంచి అనుభవం వచ్చేలా ఎంపెడా రికార్డ్ బుక్ కూడా అందజేసింది.

రెండు సార్లు పొలం దున్ని, బాగా ఆరబెట్టిన తర్వాత కుంట తయారు చేస్తారు. వడకట్టి మరీ నీళ్లు నింపుతారు. 480 కేజీల లైమ్ ను వేసి.. పీహెచ్ 6.70 ఉండేలా చూస్తారు. 60 మరియు 80 మెష్ నెట్స్ తో పక్కాగా స్క్రీనింగ్ చేశాక నాలుగు అడుగుల వరకూ నీళ్లు నింపుతారు. అనవసర జీవుల్ని నివారించడం కోసం 300 కేజీల బ్లీచింగ్ పౌడర్ తో క్లోరినేషన్ చేస్తారు. తర్వాత ఏరేటర్ తో డీక్లోరినేషన్ చేసి.. కుంటను మూడు రోజులు వదిలేస్తారు. తర్వాత 25 కేజీల డీఆయిల్డ్ రైస్ బ్రాన్, 12 కేజీల బెల్లం, 500 గ్రాముల ఈస్ట్ తో ప్లాంక్టాన్ బ్లూమ్ తయారు చేస్తారు. తర్వాత

సమావేశానికి హాజరైన వారిని ఆహ్వానిస్తున్న ఎంపెడా డిప్యూటీ డైరెక్టర్ యు.సి. మొహాపాత్ర

యావరేజ్ బాడీ వెయిట్	ఆహార పరిమాణం
పది గ్రాములు	6.0
యాభై గ్రాములు	2.5
200 గ్రాములు	1.3
500 గ్రాములు	0.90
700 గ్రాములు	0.80

నీటి మట్టాన్ని ఐదు అడుగులకు పెంచుతారు. డీవో, పీహెచ్, ట్రాన్స్ పరెన్సీ, ఉష్ణోగ్రత, అమ్మోనియా, ఆల్కలైనిటీ లాంటి పారామీటర్లు చెక్ చేస్తారు. సెప్టెంబర్ 2017 రెండో వారం నాటికి కుంటలో మత్స్య సంపదను నిల్వ ఉంచడానికి రెడీ అవుతుంది.

స్టాకింగ్

ఒక హెక్టర్ బిస్వాల్ పొలంలో 16వేల మగ గిఫ్ట్ సీడ్స్ ను వేస్తారు. 2 నుంచి 3 సెంటీమీటర్ల పరిమాణంలో ఉండే సీడ్ ను విజయవాడ ఆర్జీసీసీ తయారుచేస్తుంది. 46 పాలిథీన్ బ్యాగుల్లో వీటిని జాగ్రత్తగా ప్యాక్ చేసి, 20 గంటల ప్రయాణం తర్వాత కుంటలో వేస్తారు. సెప్టెంబర్ 17 ఉదయం సీడ్ ను 8 హపాస్ గా వర్గీకరించి నిల్వ చేస్తారు. 99.5 శాతం సీడ్ బతికి ఉండటాన్ని మనం గమనించవచ్చు. సీడ్ ను పాలిథీన్ బ్యాగుల్లోనే ఉంచి అలాగే 23 రోజుల పాటు కుంటలోనే ఉంచుతారు. అక్టోబర్ 9న కుంటలోకి వదిలారు. నర్సరీ రేరింగ్ లో 92 శాతం బతికి ఉంటాయి. వీటి సగటు శరీర బరువు పది గ్రాములు ఉంటుంది.

పాండ్ మేనేజ్ మెంట్ అండ్ ఫీడింగ్

మార్గదర్శకాల ఆధారంగా కుంట నిర్వహణ, ఆహారం సరఫరా ఉంటుంది. ఈ నిబంధనల్ని ఆర్జీసీఏ రూపొందిస్తుంది. మొదట్లో హాపాస్ లో ఉన్న చేపలకు పెల్లెటరైజ్డ్ 32% హై ప్రోటీన్ ఎల్. వన్నామీ ష్రింప్ ఫీడ్ ను నర్సరీ సమయంలో ఇస్తారు. రోజుకు ఆరుసార్లు ఆహారం ఇస్తారు. చేప పెరుగుదల, ఆరోగ్యాన్ని రెగ్యులర్ గా మానిటర్ చేస్తారు.

తర్వాత చేపల్ని కుంటలో వదిలి.. ఐబీ ఫ్లోటింగ్ పెల్లెట్ ఫీడ్ ను ఆహారంగా ఇస్తారు. 2 మిల్లీమీటర్ల సైజులో ఉన్నప్పుడు 26 శాతం ప్రోటీన్, 3 మిల్లీమీటర్ల సైలో ఉన్నప్పుడు 30 శాతం ప్రోటీన్, 4 మిల్లీమీటర్ల సైజులో ఉన్నప్పుడు 24 నుంచి 26 శాతం ప్రోటీన్ ను ఆహారంగా ఇస్తారు. చేప వంద గ్రాముల సైజు వచ్చేవరకు రోజుకు రెండుసార్లు ఆహారం ఇస్తారు. రోజుకు రెండు నుంచి మూడు గ్రాముల బరువు పెరగడం గమనించవచ్చు. తర్వాత రోజుకు నాలుగు గ్రాముల వరకూ పెరుగుతాయి. రోజూ ఉదయం ఆరు గంటలకు, సాయంత్రం ఐదు గంటలకు ఆహారం ఇస్తారు. ఎంపెడా భువనేశ్వర్ రీజినల్ డివిజన్ కు చెందిన సాంకేతిక అధికారులు కుంటను రెగ్యులర్ గా మానిటర్ చేస్తారు. చేప ఆరోగ్యం, బరువు లాంటివి పదిహేను రోజులకు ఓసారి చెక్ చేస్తారు. ఈ పారామీటర్లను బట్టే రోజుకు ఎంత ఆహారం ఇవ్వాలో నిర్ణయిస్తారు. మొత్తం పంట దిగుబడి వచ్చేసరికి 10.81 మెట్రిక్ టన్నుల ఆహారం ఇవ్వాల్సి ఉంటుంది.

మొదట్లో ప్లాంక్టాన్ నిర్వహణ కష్టంగా ఉంటుంది. అప్పుడే డోలమైట్, ఆర్గానిక్ ఫర్మెంటెడ్ స్లర్రీని వేయాల్సి ఉంటుంది. కింద పట్టికలో ఇచ్చినట్టుగా చేప పెరుగుదలను బట్టి ఆహారాన్ని ఇవ్వాల్సి ఉంటుంది.

నీటి నాణ్యత, కుంట అడుగు భాగం పరిస్థితి, చేప ఆరోగ్యాన్ని అధికారులు ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తారు. మొత్తం పంట కాలంలో చేపలు ఎప్పుడూ అనారోగ్యం బారిన పడలేదు. అయినా సరే ముందు జాగ్రత్తగా ఫిష్ శాంపిల్స్ ను తమిళనాడు, త్రికోలిలో ఉన్న ఆర్టీసీఏ సెంట్రల్ పెథాలజీ ల్యాబ్ కు పంపడం జరిగింది. మొదట్లో చేపల పెరుగుదలో తేడా కనిపించింది. డిమాన్ స్ట్రేషన్ కుంటను దగ్గర్లోని గిఫ్ట్ ఫార్మర్లు, డిమాన్ స్ట్రేషన్ కుంటను దగ్గర్లోని గిఫ్ట్ ఫార్మర్లు, ట్రైనీలు, ఫిషరీస్ డిపార్ట్ మెంట్ అధికారులు, వాల్డ్ ఫిష్ రిప్రజెంటేటివ్స్, ఆర్టీసీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ కూడా సందర్శించారు.

గిఫ్ట్ కల్చర్ పై శిక్షణ

డిమాన్ స్ట్రేషన్ పథకంలో భాగంగా క్షేత్రస్థాయిలో మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి 21 నుంచి 23 వరకు ఇది జరిగింది. 2018లో 20 మంది రైతులకు శిక్షణ ఇచ్చారు. ఆర్టీసీఏ విజయవాడ గిఫ్ట్ హ్యాచరీ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పి.శ్రీనివాసరావు, భువనేశ్వర్ ఎంపెడా రీజినల్ డివిజన్ సాంకేతిక అధికారులు కొత్త శాస్త్రీయ సాగు పద్ధతులపై క్లాసులు తీసుకున్నారు. ప్రాక్టికల్ సెషన్స్ ను శ్రీనివాసరావు తీసుకున్నారు. ట్రైనీలకు ప్రాక్టికల్ శిక్షణ కోసం అన్ని వస్తువులు ఇచ్చారు.

గిఫ్ట్ కల్చర్ పై పుస్తకాలు, పాంప్లేట్స్ ఇచ్చారు. శిక్షణ పూర్తయ్యాక ట్రైనీలకు స్టైఫండ్ తో పాటు సర్టిఫికెట్లు కూడా ఇచ్చారు. జగత్ సింగ్ పూర్ జిల్లా ఫిషరీస్ అధికారి, వాల్డ్ ఫిష్ ఒడిషా చీఫ్ అరుణ్ పదియార్, కోల్ కతా సీఐఎఫ్ఆర్ఐ శాస్త్రవేత్తలు కూడా హాజరయ్యారు

ప్రారంభ దిగుబడి

ఎంపెడా సాంకేతిక అధికారుల పర్యవేక్షణలో 8 నెలల పాటు కుంటలో చేపల్ని సంరక్షించిన తర్వాత.. ఏప్రిల్ 25న మొదటి దిగుబడి తీశారు. గంజాం జోన్ ఫిషరీస్ డిప్యూటీ డైరక్టర్ భుయ్, భువనేశ్వర్ సీఐఎఫ్ఏ సైంటిస్ట్ అనంతరాజ్, జగత్ సింగ్ పూర్ నాబార్డ్ ఏజీఎం మహాపాత్రా, కటక్ వాల్డ్ ఫిష్ ఏఎఫ్ఓ బిసోయ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరితో పాటు యాభై మంది స్థానిక చేపల పెంపకందార్లు ఈ మొదటి దిగుబడికి ప్రత్యక్ష సాక్షులుగా ఉన్నారు. దిగుబడి తీసిన తర్వాత డిమాన్ స్ట్రేషన్ కార్యక్రమంపై సమావేశం పెట్టారు.

రైతు బిస్వాల్ ను అధికారులంతా అభినందించారు. నిర్దేశిత సమయంలో ఓ హెక్టార్ కుంట నుంచి పది టన్నులకు పైగా చేపల మొదటి దిగుబడి వచ్చింది. దీన్ని ఆదర్శంగా తీసుకుని గిఫ్ట్ కల్చర్ ను ఓ నమూనాగా తమ తమ కుంటల్లో చేయాలని మహాపాత్రా రైతులకు సూచించారు. ఎంపెడా నుంచి అన్నిరకాల సాంకేతిక సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. రైతు బిస్వాల్ ఉత్సాహం చూసిన మహాపాత్ర.. అతడ్ని మరో 36 మంది రైతుల కుంటల్లో గిఫ్ట్ కల్చర్ ను ప్రోత్సహించే వాల్డ్ ఫిష్ కన్సల్టెంట్ గా నియమించారు. గిఫ్ట్ కల్చర్ పద్ధతులు, విధానాలు, జాగ్రత్తలు, శిక్షణ కార్యక్రమం వివరాలతో ఓ బుక్ లెట్ ను అతిథులు విడుదల చేశారు.

భువనేశ్వర్ సీఐఎఫ్ఏ సైంటిస్ట్ అనంతరాజ్.. ఈ కార్యక్రమానికి

గిఫ్ట్ పెంపకం యొక్క వీక్షణ

ఎంపెడా డిప్యూటీ డైరక్టర్ ఉమేష్ చంద్ర మహాపాత్రా డిమాన్ స్ట్రేషన్ వివరాలు చెప్పారు.రైతులతో మాట్లాడుతున్న బెర్హాంపూర్ గంజాం జోన్ డీడీఎఫ్ భుయ్

అతిథిగా వచ్చారు. గిఫ్ట్ కల్చర్ ద్వారా చేపల దిగుబడి గురించి ఆయన రైతులకు అవగాహన కల్పించారు. ఏఏ దేశాల్లో గిఫ్ట్ కల్చర్ ద్వారా చేపల సాగు చేస్తున్నారో వివరించారు. హార్మోన్ అప్లికేషన్, నాణ్యమైన వెరైటీల ద్వారా ఎక్కువ దిగుబడి ఎలా పొందాలి, చేపల సీడ్ నర్సరీ వంటి అంశాలపై ఎన్నో సూచనలు చేశారు. గిఫ్ట్ కల్చర్ లో సందేహాలుంటే ఎంపెడాను కానీ, సీఐఎఫ్ఏను కానీ సంప్రదించాలని చెప్పారు. చేపల రైతులంతా మారుతున్న అవసరాలకు అనుగుణంగా ఎగుమతికి అవకాశం ఉండే గిఫ్ట్ కల్చర్ వైపు మళ్లాలని సూచించారు. గిఫ్ట్ కల్చర్ తో దేశీయ అవసరాలు తీర్చుకోవడంతో పాటు విదేశాలకు ఎగుమతి చేసే అవకాశం ఉంటుంది. దిగుబడి కార్యక్రమానికి బెర్హాంపూర్ గంజాం జోన్ డిప్యూటీ డైరక్టర్ భుయ్, జగత్ సింగ్ పూర్ నాబార్డ్ ఏజీఎం మహాపాత్ర, జగత్ సింగ్ పూర్ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఏకే పట్నాయక్, అడిషనల్ ఫిషరీస్ ఆఫీసర్ బిసోయ్ హాజరయ్యారు.

గిఫ్ట్ దిగుబడి తీస్తున్న దృశ్యం

అడిషనల్ ఫిషరీస్ ఆఫీసర్ జగత్ సింగ్ పూర్ ప్రశాంత్ పట్నాయక్, ఎంపెడా భువనేశ్వర్ ఫీల్డ్ అడ్వైజర్ దుర్గారావు కూడా ఈ కార్యక్రమంలో మాట్లాడారు.

కార్యక్రమం ఫలితాలు

గిఫ్ట్ కల్చర్ కుంట తయారీ, సీడ్ రవాణా, మగ చేపల రవాణా, బయోలాజికల్ మెజర్స్, ఆహారం, ప్రోటీన్ ఫుడ్ లాంటి వాటికి దాదాపుగా 5,71,130 రూపాయలు ఖర్చుపెట్టారు. రెండో పంటకు వచ్చే సరికి అమల్లో ఉన్న పథకం ప్రకారం 75 శాతం ఖర్చు ఎంపెడా భరిస్తుంది. మొత్తం మీద చేపల దిగుబడి 85 శాతం సర్వైవల్ తో 9,928 కేజీలు వచ్చింది. సగటు చేప బరువు 730 గ్రాములు ఉంది. మొదటి పంటకు కేజీ 95 రూపాయల చొప్పున 9,43,160 రూపాయలు ఆదాయం వచ్చింది. నమూనా కుంటలో మొదటి పంటకు వచ్చిన లాభం 3,72,030 రూపాయలు ఆదాయం వచ్చింది. ఓ హెక్టార్ కుంటలో ఖర్చు, ఆదాయ వివరాలు చూద్దాం.

సమావేశానికి హాజరైనవారిని ఉద్దేశించి మాట్లాడుతున్న జగత్ సింగ్ పూర్ నాబార్డ్ ఏజీఎం మహాపాత్రా

ఖర్చు

క్రమ సంఖ్య	అంశం	డబ్బు
1.	కుంట తయారీ	17,280 రూపాయలు
2.	బయో సెక్యూరిటీ	–
3.	మగ గిఫ్ట్ సీడ్స్	41,350 రూపాయలు
4.	సీడ్ రవాణా ఖర్చు	20,460 రూపాయలు
5.	నర్సరీ హెచ్ పీఏ –8	–
6.	తేలియాడే పెల్లెట్ ఫీడ్, రవాణా	4,19,720 రూ.
7.	లేబర్ ఛార్జీలు	56వేలు
8.	ఇంధనం, కరెంట్ ఖర్చు	7,820 రూ.
9.	ఇతర ఖర్చులు	8,500 రూ.
మొత్తం	5,71,130 రూ.	–
	రాబడి	
1.	వచ్చిన ఆదాయం	9,43,160 రూ.
2.	రెండో పంట ఆదాయం	3,72,030 రూ.

మత్స్య సంపద దిగుబడిలో కన్యాకుమారి సత్తా

శిక్షణ కార్యక్రమానిన ప్రారంభిస్తున్న ఎంపెడా నాగపట్టణం డిప్యూటీ డైరెక్టర్ సి. విల్సన్

కన్యాకుమారి భౌగోళికంగా ప్రత్యేకమైనది. ఇది భారత ఉపఖండం చివరి కొసన ఉంటుంది. అన్నివైపులా పశ్చిమ కనుమలతో నిండి ఉంటుంది. ఈ ప్రాంతం అంటా కాలువలు, కుంటలు, రిజర్వాయర్లు లాంటి మంచినీటి వనరులతో కూడి ఉంది. ఇన్ ల్యాండ్ ఫిష్ కల్చర్

గిఫ్ట్ పెంపకం యొక్క వీక్షణ

కు ఈ ప్రాంతం అనుకూలంగా ఉంటుంది. అయితే ఇంతవరకు ఆక్వాకల్చర్ లో కన్యాకుమారి పూర్తి సత్తా బయటపడలేదు. జూన్ 26 నుంచి జూన్ 28 వరకు కన్యాకుమారి ఆక్వాకల్చర్ సత్తాను పూర్తిస్థాయిలో వెలికితీయడానికి నాగర్ కోయిల్ ఫిషరీస్ అసిస్టెంట్ డైరక్టర్ ఆఫీస్ లో ఎంపెడా రీజినల్ డివిజన్ ఆధ్వర్యంలో పర్యావరణ హితమైన విభిన్నరకాల ఆక్వాకల్చర్ పద్ధతులపై అవగాహన కల్పించారు. కన్యాకుమారి జిల్లా నుంచి మొత్తం 20 మంది రైతులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నాగపట్టణం ఎంపెడా డిప్యూటీ డైరక్టర్ విల్సన్, నాగర్ కోయిల్ ఫిషరీస్ అసిస్టెంట్ డైరక్టర్ నటరాజన్, నాగపట్టణం ఎంపెడా అసిస్టెంట్ డైరక్టర్ రేజీ మాథ్యూ ఎంపెడా రిటైర్డ్ అసిస్టెంట్ డైరక్టర్ రామస్వామి సమక్షంలో ప్రారంభించారు. ఆక్వాకల్చర్ అభివృద్ధి, కుంట ఎంపిక, కుంట అభివృద్ధిలో ఎంపెడా పాత్రను విల్సన్ ప్రారంభ సెషన్లో వివరించారు. ఆక్వాకల్చర్ భిన్న జాతుల్ని పెంచాల్సిన అవసరాన్ని కూడా తెలియజెప్పారు.

రేజి మాథ్యూ హ్యాచరీ, సీడ్ తయారీ, సీడ్ ఎంపిక, ప్యాకేజింగ్, రవాణా వంటి అంశాలపై క్లాస్ తీసుకున్నారు. మొదటి రోజు సీడ్ తయారీ, దేశంలో ఉన్న వివిధ రకాల ఆక్వాకల్చర్ పద్ధతులు, కుంట తయారీ, సీడ్ నిల్వ, వంటి అంశాలపై రిటైర్డ్ అసిస్టెంట్ డైరక్టర్ రామస్వామి వివరించారు. తర్వాత ఆర్జీసీఏ కేజ్ కల్చర్ పరిశీలనకు క్షేత్ర పర్యటన ఏర్పాటు చేశారు. ముట్టోం యూనిట్ లో రెండోరోజు ఇది ఏర్పాటైంది. ముట్టోం తీరంలో కేజ్ కల్చర్ ఏర్పాటు చేసిన సీ కేజ్ లోకి ఆర్జీసీఏ ప్రాజెక్ట్ మేనేజర్ దామోదరన్ ట్రైనీలను తీసుకెళ్లారు. సీ కేజ్ ను సేఫ్టీ గేర్స్ మధ్య ఉంచారు. ట్రైనీలు కొత్త అనుభూతిని పొందారు.

కేజ్ కల్చర్ నుంచి దిగుబడి తీయడానికి రెడీ అయిన ఫైబర్ పడవలో కూడా ట్రైనీలు ప్రయాణించారు. వారిలో చాలా మందికి అదో కొత్త అనుభవం. కేజుల్లో కోబియా, పాంపనో, కోయిబా వంటి వాటిని నిల్వ ఉంచారు. కేజ్ కల్చర్ పద్ధతి, సాంకేతికత, చేప జాతులు, ఆహారం, కేజుల్లో రకాలు, వాటి నిర్వహణ , మార్కెటింగ్, సమకాలనీ పరిస్థితుల్లో కేజ్ ఫార్మింగ్ ఆవశ్యకతను దామోదరన్ వారికి వివరించారు.

మూడోరోజు తిలాపియా కల్చర్ పై శిక్షణ మొదలైంది. సీబాస్, ఇతర జాతుల కల్చర్ పై కూడా ఆర్జీసీఏ ప్రాజెక్ట్ ఇంఛార్జ్ జియో

సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఎంపెడా అసిస్టెంట్ డైరక్టర్ రేజి మాథ్యూ

క్రిస్టీ ఈపెన్, నాగర్ కోయిల్ ఫిషరీస్ అసిస్టెంట్ డైరక్టర్ నటరాజన్ అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై కూడా ట్రైనీలకు మార్గదర్శనం చేశారు. పంట దిగుబడి తీయడం, మార్కెటింగ్ పై ఎంపెడా అసిస్టెంట్ డైరక్టర్ రేజి మాథ్యూ క్లాస్ తీసుకున్నారు. డిప్యూటీ డైరక్టర్ విలన్స్ ఆక్వాకల్చర్ పై జనరల్ ఇంటరాక్షన్ తీసుకున్నారు. శిక్షణ ముగిశాక 20 మంది ట్రైనీలకు సర్టిఫికెట్లతో పాటు స్టైఫండ్ కూడా అందజేశారు. రేజి మాథ్యూ ముగింపు ఉపన్యాసంతో ట్రైనింగ్ సెషన్ ముగిసింది.

కార్యక్రమంలోని ఒక దృశ్యం

ఆక్వాకల్చర్ సీన్

నిషేధిత యాంటీబయాటిక్స్ వాడకంపై అవగాహన

△ శిక్షణ ప్రారంభించిన భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు

నిషేధిత యాంటీబయాటిక్స్ వాడకం వల్ల ఆక్వాకల్చర్ లో వచ్చే నష్టాలపై అవగాహన కోసం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలం దిరుసుముర్రు గ్రామంలో ఓ రోజంతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జులై 27న ఈ ప్రోగ్రామ్ జరిగింది. భీమవరం ఎంపెడా సబ్ రీజినల్ డివిజన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటైంది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఆక్వాకల్చర్ లో నిషేధిత యాంటీబయాటిక్స్ వాడొద్దని చెప్పడం. దీంతో పాటు ఫామ్ ఎన్ రోల్ మెంట్ స్మార్ట్ కార్డుల్ని కూడా రైతులకు పంపిణీ చేశారు

భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ప్రారంభించిన శిక్షణ కార్యక్రమానికి 125 మంది రైతులు, అధికారులు

ఆక్వాకల్చర్ సీన్

హానోవర్ ఫిషరీస్ అసిస్టెండ్ డైరక్టర్ నాగరాజు ప్రభుత్వ ప్రోత్సాహక పథకాల గురించి చెప్పారు.

హాజరయ్యారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా ఎన్ రోల్ మెంట్ కార్డుల పంపిణీ జరిగింది. నిషేధిత యాంటీబయాటిక్స్ వాడకం వల్ల మన చేపలను యూరప్ దేశాలు తిరస్కరిస్తున్నాయని భీమవరం ఎంపెడా అసిస్టెంట్ డైరక్టర్ శ్రీనివాసులు వివరించారు. నిషేధిత యాంటీబయాటిక్స్ ను వాడకుండా పరిశ్రమలో వివిధ వర్గాలు కలిసి పనిచేయాలని, ఆగస్ట్ ఆఖరు నాటికి ఫామ్ కార్డుల ఎన్ రోల్ మెంట్ కూడా పూర్తికావాలని ఆయన చెప్పారు.

ఆక్వాకల్చర్ సాగులో నిషేధిత యాంటీబయాటిక్స్ వాడకాన్ని నిర్మూలించాల్సిన అవసరం ఉందని చెప్పారు. లేకపోతే భవిష్యత్ తరాలకు ఆక్వా కల్చర్ మిగలదని తెలిపారు. కోస్తా తీరంలో ఆర్థిక వృద్ధికి ఆక్వాకల్చర్ మూలస్తంభంగా ఉందని, సుస్థిర అభివృద్ధి కోసం దీన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.
భీమవరంలో అత్యాధునిక సౌకర్యాలతో కుంట పరీక్షా కేంద్రం ఏర్పాటు కావాలని, కుంటలు కూడా సురక్షితంగా ఉండాలని శ్రీనివాసులు వివరించారు. కుంటలో నీటి నాణ్యత కూడా దిగుబడిలో ప్రముఖ పాత్ర పోషిస్తుందని చెప్పారు. భీమవరంలో ఆక్వా ల్యాబ్ పెట్టాలన్న ఎంపెడా ఉద్దేశాన్ని కూడా శ్రీనివాసులు కొనియాడారు. ఎంపెడాకు ఏపీ సర్కారు నుంచి అన్ని సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

భీమవరం ఏఎంసీ ఛైర్మన్, ఎంపెడా రైతు అయిన కొల్లా నాగేశ్వర్ రావు ష్రింప్ ధర తగ్గుదలపై మాట్లాడారు. నిషేధిత యాంటీ బయాటిక్స్ వాడకం వల్ల యూరప్ దేశాలు మన పంట తిరస్కరిస్తున్నాయని చెప్పారు. ష్రింప్ ఎగుమతి పెరుగుదల కోసం ఆక్వా రైతులందరూ ఎంపెడా దగ్గర రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. భీమవరం వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎంపెడా ఆఫీస్ నిర్మాణానికి స్థలం కేటాయిస్తామని తెలిపారు.

ష్రింప్ పెంచే రైతులంతా ఎంపెడా ఎన్ రోల్ మెంట్ కార్యక్రమంలో పాల్గొనాలని భీమవరం ఫిషరీస్ డిప్యూటీ డైరక్టర్ ఫణిప్రకాష్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆక్వాజోన్, ఫిషరీస్ డిపార్ట్ మెంట్ పథకాల గురించి ఆయన వివరించారు.
ష్రింప్ ఫామింగ్ లో మెరుగైన ఫలితాలు సాధించిన రైతు బాలకృష్ణ, భీమవరం ఎంపెడా ట్రైనీ ఫీల్డ్ సూపర్ వైజర్ అంజయ్య కూడా సెషన్లో మాట్లాడారు.

రైతులకు ఎన్ రోల్ మెంట్ కార్డ్ ఇస్తున్న భీమవరం ఎమ్మెల్యే రామాంజనేయులు

రైతుల సందేహాలు నివృత్తి చేయడానికి సెషన్ చివర్లో ఇంటరాక్టివ్ రౌండ్ కూడా పెట్టారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాన్నే జులై 26న పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు వ్యవసాయ మార్కెట్ యార్డులో 103 మంది రైతులు, అధికారులతో నిర్వహించారు.

ఇలాంటి శిక్షణ కార్యక్రమాన్నే జులై 26న పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు వ్యవసాయ మార్కెట్ యార్డులో 103 మంది రైతులు, అధికారులతో నిర్వహించారు.

విజయవాడ ఎంపెడా జాయింట్ డైరక్టర్ పి. అనిల్ కుమార్.. 2017-18లో విదేశాలకు జరిగిన సీఫుడ్ ఎగుమతి వివరాలు చెప్పారు. యూరప్ దేశాలు, అమెరికాలో పంటను తిరస్కరించడానికి గల కారణాలు కూడా వివరించారు. సీఫుడ్ ఎగుమతిలో దళారీల్ని నివారించడం కోసం ఎంపెడా ఫిష్ ఎక్స్ ఛేంజ్ పోర్టల్ ప్రారంభించిందని చెప్పారు. అమెరికా కొత్తగా తీసుకొచ్చిన సింప్ కార్యక్రమంపై కూడా అవగాహన కల్పించారు. భీమవరం ఫిషరీస్ డిప్యూటీ డైరక్టర్ ఫణి ప్రకాష్, భీమవరం ఎంపెడా అసిస్టెంట్ డైరక్టర్ శ్రీనివాసులు, పాలకొల్లు ఏఎంసీ ఛైర్మన్ గాంధీ భగవాన్ రాజు, ఆంధ్రప్రదేశ్ ఆక్వా డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ జుంగా దాస్, పాలకొల్లు ఆక్వా రైతుల సంఘం సెక్రటరీ చిన్నబాబు, వెస్ట్ గోదావరి ఫిషరీస్ అసిస్టెంట్ డైరక్టర్ ప్రసాద్, భీమవరం ఎంపెడా జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ రామాంజనేయులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. 95 శాతం మంది డీలర్లు వ్యవసాయ నేపథ్యం ఉన్నవాళ్లేనని జుంగా దాస్ వివరించారు. కాబట్టి నిషేధిత యాంటీ బయాటిక్స్ వాడకం చాలా తక్కువగానే ఉంటుందని, అందరూ కలిసి ఈ పనిచేస్తే ఈ సమస్యను అధిగమించవచ్చని చెప్పారు. నిషేధిత యాంటీ బయాటిక్స్ వాడకుండా ప్రచారం చేయడం కోసం.. ఎంపెడా ఆధ్వర్యంలో ఫోరం ఏర్పాటు చేయాలని చిన్నబాబు సూచించారు. ష్రింప్ హ్యాచరీ సందర్శించిన రైతులు

శిక్షణ తర్వాత రైతుల్ని క్షేత్ర పర్యటనకు తీసుకెళ్లారు. వాసుదేవ్ బెందూర్ కుంట, ఎంఎస్ వెస్ట్ కోస్ట్, ఎంఎస్ స్కైలైన్ హేచరీని పరిశీలించారు. బాడ్, కుంటా గ్రామాల్లో ఇవి ఉన్నాయి. ఎల్ వన్నామీ ష్రింప్ ఫామింగ్ గురించిన ప్రాథమిక సమాచారం ఈ క్షేత్ర పర్యటనతో రైతులకు తెలిసింది. సాంప్లింగ్, కేస్ట్ నెట్టింగ్, వాటర్ పారామీటర్ టెస్ట్ గురించి కూడా తెలుసుకున్నారు. శిక్షణ కార్యక్రమం విజయవంతం కావడంతో ట్రైనీలకు సర్టిఫికెట్లతో పాటు స్టైఫండ్లు అందజేశారు.

సుస్థిర ఆక్వాకల్చర్ కోసం మెరుగైన యాజమాన్య పద్ధతులపై శిక్షణ

ట్రైనీలకు సర్టిఫికెట్లు, స్టైఫండ్ ఇస్తున్న భీమవరం ఎంపెడా అసిస్టెంట్ డైరక్టర్ శ్రీనివాసులు

భీమవరం ఎంపెడా సబ్ రీజినల్ డివిజన్ ఆధ్వర్యంలో సుస్థిర ఆక్వాకల్చర్ కోసం మెరుగైన సాగు పద్ధతులపై ఎస్సీ ఎస్టీ రైతులకు పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం మండలం గోండి గ్రామంలో జులై 23 నుంచి 27 వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

సుస్థిర ఆక్వాకల్చర్ కోసం మెరుగైన యాజమాన్య పద్ధతులపై ఏర్పాటు చేసిన శిక్షణకు 20 మంది రైతులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని గోండి గ్రామ సర్పంచ్ ఆంజనేయులు ప్రారంభించారు.

శిక్షణ తరగతి యొక్క వీక్షణ

బీఎంపీస్, పథకాలు, ఎంపెడా సేవలు, ఆక్వాకల్చర్ లో విభిన్న పద్ధతులపై ఫీల్డ్ సూపర్ వైజర్ పట్నాయక్ క్లాస్ తీసుకున్నారు. ష్రింప్ కల్చర్ లో వ్యాధుల నివారణ, ఫీడ్ మేనేజ్ మెంట్ పై జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ రామాంజనేయులు క్లాస్ తీసుకున్నారు. ష్రింప్ కల్చర్ లో ఆక్వా సొసైటీల ఏర్పాటు, వాటి వల్ల లాభాలు, ఎం కృషి యాప్ లపై నేషనల్ సెంటర్ ఫర్ సస్టైనబుల్ ఆక్వాకల్చర్ ఫీల్డ్ మేనేజర్ వెంకట రమణ వివరించారు.

ఆక్వాకల్చర్ లో ఫామ్ ఎన్ రోల్ మెంట్, ఫిష్ ఎక్స్ ఛేంజ్ పోర్టల్ తో పాటు నిషేధిత యాంటీబయాటిక్స్ వాడకం వల్ల నష్టాలపై చివరిరోజు పి.శ్రీనివాసులు మాట్లాడారు. ట్రైనీలకు ఆయన సర్టిఫికెట్లు, స్టైఫండ్ అందజేశారు. అంతర్జాతీయ మార్కెట్లో వివిధ ఉత్పత్తులకు లభించే ధరలపై జరిగిన గ్రూప్ డిస్కషన్లో ట్రైనీలందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఆక్వాకల్చర్ సీన్

ఆర్నమెంటల్ ఫిష్ బ్రీడింగ్ నెట్ వర్క్ ఏర్పాటు

ఆర్నమెంటల్ ఫిష్ బ్రీడింగ్ ను ప్రోత్సహించడానికి దేశవ్యాప్తంగా ఆర్నమెంటల్ ఫిష్ బ్రీడింగ్ నెట్ వర్క్ ఏర్పాటైంది. ఏడు ఫిషరీ రీసెర్చ్ ఇన్ స్టిట్యూట్లు ఈ ప్రాజెక్టులో పాలు పంచుకుంటున్నాయి. బ్రీడింగ్, సీడ్ కల్చర్, ఫ్రెష్ వాటర్, మెరైన్ జాతుల పెంపకంలో వివిధ రకాల పద్ధతులపై పరిశోధనే ఈ సంయుక్త కార్యక్రమం లక్ష్యం. సుస్థిర ఆక్వాకల్చర్ కోసం, పరిశ్రమ భవిష్యత్ కోసం ఈ పరిశోధన ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

దేశంలో ఉన్న అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఆర్నమెంటల్ ఫిష్ పరిశోధకులకు, పరిశ్రమ మెరుగైన సమన్వయం ఉండాల్సిన అవసరం ఉందని ఐకార్ జాయింట్ డైరక్టర్ జేకే రీనా అభిప్రాయపడ్డారు. ఆర్నమెంటల్ ఫిష్ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలకు ఈ పరిశోధన పరిష్కారం చూపుతుందని అంటున్నారు.

ఆర్నమెంటల్ ఫిష్ పరిశ్రమకు దేశీయంగా మంచి డిమాండ్ ఉన్నా.. పరిస్థితులకు తగ్గట్టుగా వ్యవహరించే మెకానిజం మాత్రం అభివృద్ధి చేయాల్సి ఉంది. ఆక్వా ఎగుమతుల్ని పెంచడానికి ఆర్నమెంటల్ ఫిష్ పరిశ్రమ కీలకమని ప్రభుత్వం భావిస్తోంది. అండమాన్ నికోబార్ దీవులు, లక్ష దీవులు, గల్ఫ్ ఆఫ్ మన్నార్, గల్ఫ్ ఆఫ్ కచ్ లో మెరైన్ ఆర్నమెంటల్ ఫిష్ పరిశ్రమ ఎక్కువగా ఉంది. ఈశాన్య భారతంలోని పశ్చిమ కనుమల్లో ఫ్రెష్ వాటర్ ఆర్నమెంటల్ ఫిష్ పరిశ్రమ ఎక్కువగా ఉంది.

మెరుగైన మార్కెటింగ్ ఒప్పందాలు కుదుర్చుకుని ఆర్నమెంటల్ ఫిష్ గ్రామాల్ని అభివృద్ధి చేయాలనేది ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం. భువనేశ్వర్ సెంట్రల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఫ్రెష్ వాటర్ ఆక్వాకల్చర్, బారక్ పూర్ సెంట్రల్ ఇన్ ల్యాండ్ ఫిషరీస్ రీసెర్చ్ ఇన్ స్టిట్యూట్, లక్నో నేషనల్ బ్యూరో ఆఫ్ ఫిష్ జెనెటిక్ రిసోర్సెస్, చెన్నై సెంట్రల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ బ్రాకిష్ వాటర్ ఆక్వాకల్చర్, ముంబై సెంట్రల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ ఎడ్యుకేషన్, ఉత్తరాఖండ్ భీమ్ టాల్ డైరక్టరేట్ ఆఫ్ కోల్డ్ వాటర్ ఫిషరీ రీసెర్చ్, కూడా ఈ ప్రాజెక్టులో పాలు పంచుకుంటున్నాయని సీఎంఎఫ్ఆర్ఐ డైరక్టర్ గోపాలకృష్ణన్ చెప్పారు.

పెరుగుతున్న సీఫుడ్ వినియోగం.. సమస్యగా మారిన ధర

మెరైన్ స్టివార్డ్ షిప్ కౌన్సిల్ చేసిన సర్వేలో.. సీఫుడ్ వినియోగదారులు నాణ్యతను కోరుకుంటున్నట్టు తేలింది. గ్లోబ్ స్కాన్ రీసెర్చ్ ఏజెన్సీ సర్వేలో 22 దేశాల్లో ఉన్న వినియోగదారుల్ని ప్రశ్నించింది. వీరిలో 72 శాతం మంది సూపర్ మార్కెట్ లు చెబుతున్నట్టుగా సరుకు ఉందో లేదో.. స్వయంగా చెక్ చేయడానికి మొగ్గుచూపారు. 2016 సర్వే కంటే ఈసారి సర్వేలో వినియోగదారుల అభిప్రాయం వేగంగా పెరిగింది. 2016 సర్వేలో 68 శాతం మంది వినియోగదారులు మాత్రమే వ్యక్తిగతంగా సరుకు చెక్ చేయడానికి మొగ్గు చూపారు.

సముద్రాల్ని పరిరక్షించాలంటే సీఫుడ్ లో నాణ్యమైన సరుకునే కొనుగోలు చేయాలని వినియోగదారులు అభిప్రాయపడుతున్నారు. కానీ కొనేటప్పుడు మాత్రం నాణ్యత కంటే ధరకే ప్రాధాన్యత ఇస్తున్నారు.

సర్వే ప్రకారం.. వినియోగదారులంతా సముద్రాల్ని రక్షించే విషయంలో సీరియస్ గానే ఉన్నారు. కానీ వినియోగదారులుగా తామేం చేయాలో వారికి అవగాహన లేదు. మెరైన్ స్టివార్డ్స్ కౌన్సిల్ మార్కెటింగ్ హెడ్ రిచర్డ్ స్టోబర్ట్ చెప్పిన దాని ప్రకారం.. నాణ్యమైన సీఫుడ్ వినియోగం విషయంలో వినియోగదారులకు తేలికైన పద్ధతిని అభివృద్ధి చేయాల్సి ఉంది. సీఫుడ్ ధర అనేది కీలకంగా మారిన తరుణంలో.. ప్రపంచంలో సగం మంది వినియోగదారులు వారానికోసారి అయినా సీఫుడ్ తింటామని చెప్పారు. కాబట్టి సరసమైన ధరకు నాణ్యమైన సరుకు అందుబాటులో ఉంచడం కీలకంగా మారింది.

ఎంఎస్ సీ బ్లూ లేబుల్ మీద వినియోగదారుల్లో ఎక్కువ నమ్మకం ఉందని తేలింది. 2016తో పోలిస్తే 2018లో బ్లూ లేబుల్ పై వినియోగదారుల నమ్మకం 32 నుంచి 37 శాతం పెరిగింది. 69 శాతం మంది వినియోగదారులు ఈ పెరుగుదల నిజమేనని కూడా అంగీకరించారు.

- www.seafoodnews.com

ఆక్వాకల్చర్ సీన్

అన్ సస్టైనబుల్ ఫిష్ వినియోగం

సముద్రాల్లో మూడోవంతు వాటిల్లో చేపల వేట ఎక్కువగా ఉంది. చేప వినియోగం కూడా ఎప్పటికంటే చాలా ఎక్కువగా ఉంది. అయితే చేప ప్రోటీన్ విషయంలో మాత్రం సస్టైనబులిటీ అనేది సవాలుగా మారింది. ఈ మేరకు ఐక్యరాజ్యసమితి జులై 9, సోమవారం ఈ నివేదిక ఇచ్చింది.

యూఎన్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ ప్రకారం.. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో, పోషకాహార లోపం ఉన్నచోట.. చేపల వేట ఎక్కువగా ఉంది.

ప్రస్తుతం సీఫుడ్ పై తీవ్ర ఒత్తిడి ఉంది. సీఫుడ్ సుస్థిరాభివృద్ధి కోసం ప్రభుత్వాలు మరింత నమ్మకమైన విధానాలను ఆచరించాల్సిన అవసరం ఉంది. ఎఫ్ఏఓ ఫిషరీస్ అండ్ ఆక్వాకల్చర్ డిపార్ట్ మెంట్ డైరక్టర్ మాన్యువల్ బెరేంజ్ సర్కారుకు ఈ సూచన చేశారు.

భవిష్యత్తులో ఆఫ్రికా చేపల్ని దిగుమతి చేసుకునే అవసరం రావచ్చని మాన్యువల్ బెరేంజ్ థామస్ రూటర్స్ ఫౌండేషన్ కు చెప్పారు. సీఫుడ్ లభ్యత తగ్గిపోతే.. ధరలు పెరిగే అవకాశం ఉందని, అవి పేదలకు భారంగా మారుతాయని అంచనా.

ఆఫ్రికాకు మెరుగైన ఆక్వాకల్చర్ అవకాశాలున్నాయని మాన్యువల్ బెరేంజ్ అంచనా వేశారు. కానీ ఆర్థిక సాయం, ఫీడ్, చేపల సరఫరా జరిగితే అది సాధ్యమౌతుంది.

గత 40 ఏళ్లలో మెరుగైనా సీఫుడ్ లభ్యతకు ఆక్వాకల్చర్ దే ప్రధాన పాత్ర. సముద్రంలో చేపల లభ్యత తగ్గిపోవడంతో.. చాలా దేశాల్లో ఆక్వాకల్చర్ పై దృష్టి పెట్టారు.

అల్జీరియా ఇప్పటికే సహారా ఎడారిలో రైతుల్ని ఆక్వాకల్చర్ దిశగా ప్రోత్సహిస్తోంది. రైతుల ఆదాయం పెంచడంతో పాటు చేపల ఉత్పత్తిని పెంచడానికి ఈ చర్య ఉపయోగపడుతుంది.

అయితే విపరీతమైన ఆక్వాకల్చర్ కారణంగా పర్యావరణం పాడవుతుందని, వ్యాధి కారక జాతుల్ని సముద్రంలో ప్రవేశపెట్టే ప్రమాదం ఉందని విమర్శకులు వాదిస్తున్నారు. అయితే దీనికి నియంత్రణ, సరైన విధానాల అవసరం చాలా ఉందని బెరేంజ్ అభిప్రాయపడుతున్నారు.

ఆకలిని నిర్మూలించడానికి అభివృద్ధి చెందిన దేశాలు కూడా ఫిష్ ఫామింగ్ ను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా సంప్రదాయేతర చేప ఉత్పత్తుల దిగుబడి బాగా పెరిగింది. 1974లో ఇది కేవలం పది శాతమే. కానీ 2013లో 31.4 శాతం కాగా.. 2015లో 33.1 శాతానికి పెరిగింది.

చేపల దిగుబడి కూడా బాగా పెరిగింది. 1961లో ప్రతి మనిషికి 9 కేజీల చేప లభ్యత ఉండగా.. ఇప్పుడు అది 20.2 కేజీలకు పెరిగింది. ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకునే వినియోగదారులందరూ చేపల వినియోగం వైపు మళ్లడంతో.. భవిష్యత్తులో చేప లభ్యత బాగా పెరిగే అవకాశం ఉంది.

ప్రస్తుతానికి 32.2 బిలియన్ల మంది 20 శాతం యానిమల్ ప్రోటీన్ కోసం చేపలపైనే ఆధారపడుతున్నారు.

ఫిషరీస్ సుస్థిరాభివృద్ధి సాధించాలంటే నష్టాలు తగ్గించడంతో పాటు వేస్టేజ్ కూడా తగ్గాల్సిన అవసరం ఉందని ఎన్జీవో వాల్డ్ ఫిష్ ప్రోగ్రామ్ లీడర్ శకుంతల అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం దొరుకుతున్న చేపల్లో తీరానికి వచ్చే సరికి.. 35 శాతం వృథాగా పోతున్నాయని లెక్కలున్నాయి.

చేప తల, చేప ఎముకల్లో ఎక్కువగా ప్రోటీన్ ఉంటుంది. పోషకాల పరంగా ఇవే విలువైనవి. ఈ భాగాలు తినడానికి కాస్త కఠినంగా ఉంటాయి కాబట్టి.. తేలికగా జీర్ణమయ్యే విధంగా మెరుగైన పద్ధతుల్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది.

చేపల్లో ఫార్మాలిన్, అమ్మోనియా కంటామినేషన్ ను గుర్తించే సీఐఎఫ్ టెస్ట్ కిట్ల పంపిణీ - వా ణిజ్య ఉత్పత్తికి సర్వం సిద్ధం

△ హైమీడియా లేబొరేటరీస్ డైరెక్టర్ విష్ణు వర్కెకు ఎంఓయు అందజేస్తున్న ఐసిఎఆర్–సిఐఎఫ్ టి డైరెక్టర్ సి.ఎన్.రవిశంకర్

కొచ్చిన్ ఐసీఏఆర్ సెంట్రల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీ ఆధ్వర్యంలో చేపల్లో రసాయన అవశేషాలైన ఫార్మాలిన్ అమ్మోనియాను గుర్తించే సీఐఫ్ కిట్ వాణిజ్య ఉత్పత్తికి సర్వం సిద్ధమైంది. 2018 జులై 4న కొచ్చిన్ ఐసీఏఆర్ – సీఐఎఫ్టీ లో జరిగిన ఫంక్షన్ లో వాణిజ్య లైసెన్స్ ను ముంబైకి చెందిన హైమీడియా ల్యాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ కు ఇచ్చారు. ఎంఓయూ కూడా కుదుర్చుకున్నారు. ఐసీఏఆర్ – సీఐఎఫ్టీ దిగుబడి, ప్రాసెసింగ్ లో ముందంజలో ఉందని ఆ సంస్థ డైరక్టర్ డాక్టర్ రవిశంకర్ చెప్పారు. వినియోగదారులు తేలికగా గుర్తించే విధంగా డిటెక్షన్ కిట్ లు అభివృద్ధి చేశారు. వారు స్వయంగా చేపల్లో రసాయన అవశేషాలు ఉన్నాయేమో పరీక్షించుకునే విధంగా ఈ కిట్లు ఉన్నాయి. అందుబాటు ధరల్లో నాణ్యమైన సరుకు అందించడానికి కట్టుబడి ఉన్నామని హైమీడియా ల్యాబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ డైరక్టర్ రవిశంకర్ చెప్పారు.

దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లో అందుబాటు ధరలకు అందించడానికి తమ కంపెనీ కట్టుబడి ఉందని హైవపర్ ల్యాబరేటరీ ప్రైవేట్ లిమిటెడ్ చెప్పింది. ఈ కార్యక్రమంలో కిట్స్ అభివృద్ధి చేసిన ఐసీఏఆర్ – సీఐఎఫ్టీ శాస్త్రవేత్తలు ప్రియ, లాలీలను సత్కరించారు. కార్యక్రమానికి డివిజన్ క్వాలిటీ అండ్ డెవలప్ మెంట్ హెడ్ జైనుద్దీన్ స్వాగతోపన్యాసం చేశారు. ఇన్ స్టిట్యూట్ టెక్నాలజీ మేనేజ్ మెంట్ ఇంఛార్జ్ జార్జి నినాన్ ధన్యవాదాలు చెప్పారు.

- CIFT

ఐసీఏఆర్ సీఐఎఫ్టీ సౌజన్యంతో ఏర్పాటు చేసిన మొబైల్ చేపల అమ్మకం సెంటర్

ప్రసంగిస్తున్న డా. రవి శంకర్

కుమరకోమ్ ప్యారడైజ్ రిసార్ట్స్ లో ఐసీఏఆర్ సీఐఎఫ్టీ అభివృద్ధి చేసిన రిఫ్రిజిరేటర్ తో కూడిన మొబైల్ చేపల అమ్మకం కేంద్రాన్ని జులై 13, 2018న ప్రారంభించారు. హౌస్ బోట్ పర్యాటకుల కోసం ఈ తరహా కేంద్రాన్ని తొలిసారిగా ఏర్పాటు చేశారు.

ఈ కేంద్రంలో ఫ్రెష్ బ్యాక్ వాటర్ చేపల్ని ప్రదర్శనకు ఉంచుతారు. అక్కడికక్కడే చేపల్ని ముక్కలు చేసి, శుభ్రపరచి, వండి మరీ వినియోగదారులకు అందిస్తారు. కుమరకోం గ్రామ పంచాయితీ మేనేజ్ మెంట్ ప్రతినిధుల సమక్షంలో ఈ యూనిట్ ను ఐసీఏఆర్ సీఐఎఫ్టీ డైరక్టర్ రవిశంకర్ ప్రారంభించారు. చేపలకు ఉన్న డిమాండ్ ను రవిశంకర్ వివరించారు.
ఆరోగ్య విషయంలో కూడా చేపల ప్రాధాన్యతను వివరించారు. ఐసీఏఆర్ సీఐఎఫ్టీ ఇంజినీరింగ్ హెడ్ సామ్యూల్ రిఫ్రిజిరేటర్ తో కూడిన మొబైల్ చేపల విక్రయ కేంద్రం పనితీరును వివరించారు. ఐసీఏఆర్ సీఐఎఫ్టీ కార్యకలాపాల్ని కూడా అందరికీ వివరించారు.

అపరిశుభ్ర హ్యాండ్లింగ్, మార్కెటింగ్ ప్రాక్టీస్ ను నివారించడానికి ఐసీఏఆర్ సీఐఎఫ్టీ ఆధ్వర్యంలో రిఫ్రిజిరేటర్ తో కూడిన మొబైల్ చేపల విక్రయ కేంద్రాన్ని ఐసీఏఆర్ సీఐఎఫ్టీ అభివృద్ధి చేసింది. ఈ కేంద్రం ప్రత్యేకత ఏంటంటే.. చేపల ప్రదర్శన, నిల్వతో పాటు మంచి రిఫ్రిజిరేషన్ సిస్టమ్ కూడా అందుబాటులో ఉంది. ఈ కేంద్రంలో వినియోగదారులు పారదర్శమైన కవర్ల ద్వారా చేపల్ని నేరుగా చూసి వాళ్లకు నచ్చిన వాటిని ఎంచుకునే అవకాశం ఉంది. మెరుగైన వాతావణరం ఉంటే.. ఈ కేంద్రంలో చేపల్ని 4 నుంచి 5 రోజుల పాటు ఫ్రెష్ గా నిల్వ చేసుకోవచ్చు.

- CIFT

2018, జులై 10న పుదుచ్చేరి కోస్టల్ ఫిషరీస్ తో కలిసి.. నేషనల్ ఫిష్ ఫార్మర్స్ డే జరిపిన ఐసీఏఆర్, సీఐబీఏ

చేపల దిగుబడి ఎక్కువగా వచ్చే నదుల్లో కాలుష్యం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని శాస్త్రవేత్తలు చెప్పారు. ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం మెరుగైన విధానాలతో చేపల దిగుబడి పెంచడమేనని పుదుచ్చేరి అదనపు వ్యవసాయ డైరక్టర్ వసంత కుమార్ చెప్పారు. ఐసీఏఆర్ లాంటి వివిధ సంస్థలు అభివృద్ధి చేసిన పద్ధతుల ద్వారా మంచి దిగుబడితోపాటు మంచి ఫలితాలు సాధించిన రైతులతో సమాచార సేకరణ ద్వారా కూడా రైతులు లబ్ధి పొందుతారని చెబుతున్నారు. సీఐబీఏ సాంకేతికతతో కేజ్ ఫామింగ్ ద్వారా సీబాస్ సాగు చేసిన ఔత్సాహిక రైతు ప్రేమ్ కుమార్ తన అనుభవాలు పంచుకున్నారు. తమిళనాడు కాంచీపురం జిల్లా వెన్నంగుపట్టుకు చెందిన రైతు ఈ ప్రేమ్ కుమార్. ఈ కల్చర్ తో వచ్చే లాభాల్ని కూడా ప్రేమ్ కుమార్ వివరించారు.

తక్కువగా ఉపయోగించే బ్రాకిష్ వాటర్ నుంచి ఎక్కువ చేపల దిగుబడి సాధించేలా తూర్పు, పశ్చిమ తీరాల్లో సీఐబీఏ చేస్తున్న కార్యక్రమాల్ని సీఐబీఏ ఫిన్ ఫిష్ కల్చర్ డివిజన్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ కైలాసం వివరించారు. చేపల దిగుబడి పెంచడంతో పాటు జాలర్ల ఆదాయం పెంచడానికి పుదుచ్చేరి ఫిషరీస్ స్పెషలిస్ట్ తిరు తిరుమూలన్ చెప్పారు. ఏపీ నాగాయలంకలో సీఐబీఏ చేపట్టిన మడ్ క్రాబ్ పెంపకంలో జీరో నిల్వ ఉంచే పద్ధతి గురించి సీఐబీఏ ప్రిన్సిపల్ సైంటిస్ట్ శ్యామ దయాల్ వివరించారు. ఎంఎస్ఎస్ఆర్ఎఫ్ ఫీల్డ్ అధికారులు, శాస్త్రవేత్తలు, ఫిషరీస్ డిపార్ట్ మెంట్ అధికారులు, 120 మంది చేపల రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఫిష్ ఫార్మర్స్ డే ప్రాధాన్యత గురించి సీఐబీఏ సోషల్ సైన్సెస్ డివిజన్ ఇంఛార్జ్ సైంటిస్ట్ సాయిరాం రైతులకు వివరించారు. సీఐబీఏ ప్రిన్సిపల్ సైంటిస్టులు కుమరన్, డెబోరల్ విమల ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. చేపల రైతుల సందేహాలకు కూడా సమాధానాలిచ్చారు.

- ICAR-CIBA

న్యూస్ స్పెక్ట్రమ్

భారత తూర్పు తీరంలో స్టింగ్ రే కొత్త జాతిని కనిపెట్టిన ఇద్దరు సైంటిస్టులు



దేశ కోస్తా తీరంలో స్టింగ్ రే కొత్త జాతి ఇండియన్ ఓషన్ బ్లూ స్పాటెడ్ మాస్క్ రే ను శాస్త్రవేత్తలు కనిపెట్టారు. స్టింగ్ రేస్ ఫ్లాట్ బాడీ ఉండే సముద్రపుజీవులు. వీటికి పొడవైన తోక లేదా స్టింగర్ ఉంటుంది. 2015లో దేశ దక్షిణ తీరంలో ఆస్ట్రేలియా శాస్త్రవేత్తలు స్టింగ్ రే లో కొత్త జాతిని కనిపెట్టారు. 1973లో స్టింగ్ రే జాతిని భారతీయ శాస్త్రవేత్తలు కనిపెట్టిన తర్వాత అదే ఫ్యామిలీకి చెందిన మరో జాతిని కనిపెట్టడం ఇదే మొదటిసారి. కొత్త జాతి బంగాళాఖాతంలో కనిపెట్టబడింది. ఏపీ, తమిళనాడు తీరాల్లో దొరుకుతోంది. లక్షద్వీప్ తీరం, టాంజానియా తీరాల్లో కూడా ఈ కొత్త జాతి దొరుకుతుంది. ఎస్లీవియర్ మాసన్ రీసెర్చ్ పేపర్ లో ఈ పరిశోధన ఫలితాలు ప్రచురించారు.

బ్లూస్పాటెడ్ మాస్క్ రే లో 11 లీనియేజెస్ కు చెందిన జాతులున్నాయి. వీటిలో 9 జాతులకు చెందిన వివరాలన్నీ అందుబాటులో ఉన్నా.. మరో రెండు జాతుల వివరాలు మాత్రం తెలియాల్సి ఉంది. ఇండియన్ ఓషన్ మాస్క్ రేని కొత్త జాతిగా వివరించారు.

ఐసీఏఆర్ సెంట్రల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ ఎడ్యుకేషన్ కు చెందిన ఇద్దరు శాస్త్రవేత్తలు అన్నం పవన్ కుమార్, రాజన్ కుమార్ తో పాటు తైవాన్ , న్యూకెలడోనియాకు చెందిన మరో ఇద్దరు శాస్త్రవేత్తలు కలిసి డీఎన్యే బార్ కోడింగ్ ద్వారా ఈ కొత్త జాతిని కనిపెట్టారు. వీరికి సెంట్రలన్ మెరీన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇన్ స్టిట్యూట్ కూడా సహకరించింది. ఈ జాతిని మొదట్లో బ్లూ స్పాటెడ్ మాస్క్ రే గా అనుకున్నా.. తర్వాత మాలిక్యులవర్ లెవల్లో విశ్లేషించిన తర్వాత దీన్ని కొత్తజాతిగా తేల్చారు. వివిధ దేశాలకు చెందిన జాతుల్ని కూడా పరిశీలించిన తర్వాత ఈ నిర్థారణకు వచ్చారు. ఇండియన్ వాటర్స్ లో దొరికింది కాబట్టి దీనికి నియోట్రైగాన్ ఇండికా అని పేరు పెట్టినట్టు శాస్త్రవేత్త పవన్ కుమార్ వివరించారు.

తాము పరిశోధన చేసిన కొత్త జాతి 16.6 సెంటీమీటర్ల పొడవు, 24 సెంటీమీటర్ల వెడల్పుతో ఉండే సబ్ అడల్ట్ స్పీసీస్ అని జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు శాస్త్రవేత్తలు ఇచ్చిన నివేదికలో శాస్త్రవేత్తలు వివరించారు. అయితే వయసును బట్టి పరిమాణంలో తేడాలుంటాయి. ఈ పరిశోధనకు ముందు ఇదే ఫ్యామిలీకి చెందిన ఓ జాతిని 45 ఏళ్ల కిందట భౌతిక లక్షణాలను బట్టి కనిపెట్టినట్టు శాస్త్రవేత్తలు చెప్పారు. దేశంలో సముద్రపు జీవుల్లో వైవిధ్యతపై జరిగిన పరిశోధనలు చాలా తక్కువ స్థాయిలో జరిగాయని ముంబై సీఎంఎఫ్ఆర్ఐ శాస్త్రవేత్తలు చెప్పారు. తీరంలో ఇంకెన్ని జాతులు వివరాలు తెలియకుండా ఉన్నామో చెప్పలేమని సీఎంఎఫ్ఆర్ఐ శాస్త్రవేత్త అఖిలేష్ చెప్పారు.

- www.hindustantimes.com

సూపర్ మార్కెట్ లో చెప్పిన విధంగా సరుకుల నాణ్యత ఉందో.. లేదో పరీక్షించాలనుకుంటున్న సీఫుడ్ వినియోగదారులు

22 దేశాల్లోని 25 వేల మంది వినియోగదారుల్ని గ్లోబ్ స్కాన్ రీసెర్చ్ ఏజెన్సీ సర్వే చేసింది. సూపర్ మార్కెట్లో చెప్పిన విధంగా నాణ్యత ఉందో.. లేదో వ్యక్తిగతంగా పరీక్షించుకోవాలనుకుంటున్నట్టు 72 శాతం మంది చెప్పారు. 2016 ఎంసీఎస్ సర్వేలో వ్యక్తిగతంగా పరీక్షించాలనుకున్న వారి సంఖ్య 68 శాతం కాగా.. ఇప్పుడు ఆ సంఖ్య పెరిగింది.

సముద్రాల్ని పరిరక్షించాలంటే సుస్థిరమైన వనరుల నుంచి సీఫుడ్ తీసుకోవాల్సిన అవసరం ఉందని వినియోగదారులు అభిప్రాయపడ్డారు. అయితే సీఫుడ్ కొనేటప్పుడు వినియోగదారులు నాణ్యత కంటే ధరకే ప్రాధాన్యత ఇస్తున్నట్టు గుర్తించారు.

వినియోగదారులందరూ సముద్రాన్ని పరిరక్షించాలని అనుకుంటున్నారు. కానీ వినియోగదారులుగా వాళ్లేం చేయాలో తెలియడం లేదు. నాణ్యమైన సీఫుడ్ కోసం మెరుగైన పద్ధతుల్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం గతం కంటే ఇప్పుడు ఎక్కువగా ఉందని మెరీన్ స్టివార్డ్ షిప్ కౌన్సిల్ మార్కెటింగ్ హెడ్ రిచర్డ్ స్టోబాట్ చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా వారానికోసారి సీఫుడ్ తింటామని సగం మంది వినియోగదారులు చెబుతున్న తరుణంలో.. అందుబాటు ధరల కోసం వినియోగదారులు చూస్తున్న సమయంలో.. నాణ్యత సూచీలతో లేబుళ్లు వేసి అందుబాటు ధరల్లో అందించాల్సిన అవసరం ఉంది. ఎంఎస్ సీ బ్లూ లేబుళ్లపైన వినియోగదారుల్లో నమ్మకం కూడా ఎక్కువగా ఉందని సర్వేలో తేలింది. ఈ లేబుల్ గురించి వినియోగదారులు అర్థం చేసుకునే విధంగా మరింత మెరుగైన విధానాలు తీసుకురావాల్సిన అవసరం ఉంది. సర్వే ప్రకారం 69 శాతం మంది వినియోగదారులు బ్లూ లేబుల్ ను నమ్ముతున్నారు. బ్లూ ఎంఎస్ సీ లేబుల్ ను అర్థం చేసుకునే వారి సంఖ్య కూడా క్రమంగా పెరుగుతోంది. 2016 నుంచి 2018 వరకు లేబుల్ ను అర్థం చేసుకునే వారి సంఖ్య 32 నుంచి 37 శాతానికి పెరిగింది.

- www.seafoodnews.com

వేగవంతమైన మత్స్య ఉత్పత్తి సృష్టిపై శిక్షణ కార్యక్రమం

2017 జులై 28-31 మధ్య సౌరాష్ట్ర రైతులకు గేర్ ఫ్యాబ్రికేషన్, నెట్ అమ్మకం, రిపేర్ గురించి శిక్షణ అందించడానికి ఐసీఏఆర్ సెంట్రల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. హైదరాబాద్ నేషనల్ ఫిషరీస్ డెవలప్ మెంట్ బోర్డ్ ఈ కార్యక్రమాన్ని స్పాన్సర్ చేసింది. జాలర్ల నైపుణ్యాన్ని పెంచడానికి శిక్షణ ఆవశ్యకతను సెంటర్ ఇంఛార్జ్ సైంటిస్ట్ టామ్స్ జోసెఫ్ వివరించారు. రెగ్యులర్ గా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఈ రంగంలో వస్తున్న అధునాతన సాంకేతికతలపై రైతులకు అవగాహన కల్పించవచ్చని చెబుతున్నారు. కోర్స్ డైరక్టర్, శాస్త్రవేత్త ప్రజిత్ శిక్షణ కార్యక్రమం లక్ష్యం, షెడ్యూల్, స్వరూపాన్ని వివరించారు. ట్రైనింగ్ ప్రోగ్రామ్ శాస్త్రవేత్త ఏకే ఝా, ఐసీఏఆర్ సీఎంఎఫ్ఆర్ఐ ఆర్సీ ఇంఛార్జ్ శాస్త్రవేత్త వినయ్ కుమార్ వేస్ ను కూడా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెరవల్ కు చెందిన వివిధ ఫిషర్ మెన్ సొసైటీల నుంచి పాతిక మంది జాలర్లు పాల్గొన్నారు. చేపల వేటకు ఉపయోగించే పరికరాల తయారీ, వాటి రిపేర్ పై అవగాహన కల్పించారు. సాంకేతిక అధికారులు పుంగేరా, మల్మాడీ ప్రాక్టికల్ సెషన్ నిర్వహించారు.

బాధ్యతాయుతమైన చేపలు పట్టే విధానం, చేపల వేటకు వాడే పరికరాల రిపేర్, గిల్ నెట్స్, స్వేర్ మెష్ కార్డ్ బాగు చేయడం వంటి వాటిపై పుంగేరీ, మల్మాడీ ప్రాక్టికల్ గా శిక్షణ ఇచ్చారు. జులై 31, 2018న సెంటర్ ఇంఛార్జ్ శాస్త్రవేత్త జాలర్లకు సర్టిఫికెట్లు అందజేశారు.

- CIFT

సభ్యత్వ ఆర్డర్/రెన్యువల్ ఫారమ్

దయచేసి నన్ను/మమ్మల్ని ఎంపెడా వార్తాలేఖకు ఒక సభ్యుడిగా చేర్చండి/ నా ఇప్పటి సభ్యత్వాన్ని రెన్యువల్ చేయండి. ఒక సంవత్సరానికి సభ్యత్వ రుసుము రూ. 1000/– జీఎస్టీతో కలిపి, ది సెక్రటరీ, ఎంపెడా పేరిట కొచ్చిలో చెల్లింపు చేసే విధంగా తీయబడిన లోకల్ చెక్/డీడీ సం...

తేదీ.. ను జత చేయబడింది; దయచేసి ఈ కింది చిరునామాకు జర్నల్ ను పంపండి.

....

....

ఫోన్.నెం..ఫ్యాక్స్:..

ఈమెయిల్ ....

వివరాలకు సంప్రదించండి;
ద ఎడిటర్, ఎంపెడా న్యూస్‌లెటర్, ఎంపెడా హౌస్, పనంపిల్లి నగర్, కొచ్చి – 682 036
ఫోన్: 2311979,2321722 ఫ్యాక్స్: 91–484–2312812
ఇమెయిల్ : newslet@mpeda.gov.in

Subscription Order / Renewal Form

Please enroll me / us as a subscriber / renew my existing subscription of the MPEDA Newsletter. The subscription fee of Rs. 1000/- inclusive of GST for one year is enclosed vide local cheque/DD No...
dt........................ drawn in favour of The Secretary, MPEDA', payable at Kochi.
Please send the journal to the following address:

....

....

Tel No.. Fax : ....

E mail ....

For details, contact:
The Editior, MPEDA Newsletter, MPEDA House, Panampilly Nagar, Kochi - 682 036
Tel: 2311979, 2321722, Fax: 91-484-2312812. Email : newslet@mpeda.gov.in

ఐసీఏఆర్ ఫౌండేషన్ డే సందర్భంగా ఆక్వాకల్చర్ స్టార్టప్ కు ప్రోత్సాహం

సాంకేతికత వాడకాన్ని పెంచడానికి స్టార్టప్ కార్యక్రమాలు చేస్తున్నారు. చేపల సాగులో వినూత్న ఆవిష్కరణల కోసం ఇవి చాలా అవసరమన్నారు. జులై 16, 2018న ఐసీఏఆర్ 90వ వార్షికోత్సవం సందర్భంగా చేపలసాగులో స్టార్టప్ ల ఏర్పాటుపై మేధోమధన కార్యక్రమాన్నిఐసీఏఆర్ సీబీఏ నిర్వహించింది.

ఈ కార్యక్రమంలో ప్రధానంగా ఏపీ, తమిళనాడు, కర్ణాటక, కేరళకు చెందిన ఫిషరీస్ కాలేజీ విద్యార్థుల ప్రాజెక్టుల్ని పరిశ్రమకు చెందిన నిపుణుల పరిశీలనకు ఉంచారు. ఎంపెడా, ఎన్ఎఫ్డీబీ, ఎంఎస్ ఎమ్ ఈ, సీఐఐ, ఫిక్కీతో పాటు పెట్టుబడిదారులు, స్టార్టప్ లు, రైతులు, ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు కూడా ఈ ప్రాజెక్టుల్ని చూసి తమ అభిప్రాయాలు చెప్పారు.

ఫ్రెష్ వాటర్ ఆక్వాకల్చర్ లో తక్కువ రేటుకే ఫీడ్ అందుబాటులో ఉంచాలని సూచనలు వచ్చాయి. వాల్యూయాడెడ్ ఉత్పత్తులకు సరైన లేబులింగ్, సర్టిఫికేషన్, మార్కెటింగ్ సౌకర్యాలు ఉండాలని చెప్పారు. ఆక్వాకల్చర్ వేక్సిన్లు, సీవీడ్ సాంకేతికతలు, ప్రోబయోటిక్స్, ఐవోటీ, ఆండ్రాయిడ్ ను ఉపయోగించుకుని ఆన్ లైన్ డెలివరీ సిస్టమ్ కూడా అభివృద్ధి చేయాలని, జెనెటికల్లీ ఇంప్రూవ్డ్ ఆర్నమెంటల్ ఫిష్, లైవ్ ఫిష్ మార్కెటింగ్ సిస్టమ్ కలిపి ఇంటిగ్రేటెడ్ ఆక్వాకల్చర్ సిస్టమ్ అభివృద్ధి చేయాలని కూడా సూచనలు వచ్చాయి.
విద్యార్థుల ప్రాజెక్టుల మీద నిపుణులు తమ అభిప్రాయాలు చెప్పారు. బ్యాంకులు చేసే ఆర్థిక సాయంతో పాటు వివిధ సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. స్టార్టప్ లు ప్రారంభించడంపై రైతుల సందేహాలకు సమాధానాలు చెప్పారు. ఎన్ఎఫ్డీబీ, ఎంఎస్ఎంఈ, ఎంఈడీఏకు చెందిన నిపుణులు స్టార్టప్ లను ప్రోత్సహించడానికి అందుబాటులో ఉన్న వివిధ విధానాలను వివరించారు.

సీఐబీఏ చెన్నై డైరక్టర్ అలవండి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. వచ్చే సంవత్సరంలో పరిశ్రమ వృద్ధిలో దాదాపుగా ష్రింప్ దిగుబడి ఆరు లక్షల టన్నుల వరకూ వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. అందుకే హ్యాచరీ రంగంలో స్టార్టప్ లో ఏర్పాటుకు చాలా అవకాశా లున్నాయని చెప్పారు. చేపల సాగు, ఫీడ్ సెక్టార్లో కూడా చాలా అవకాశాలున్నాయన్నారు.

ఐసీఏఆర్ సీఐబీఏ ఆధ్వర్యంలో జరిగే ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ బ్రాకన్ – 2019లో జనవరిలో జరగనుంది.ఈ సందర్భంగా స్టార్టప్ ల ఏర్పాటు, అందుకు ఉపయోగించాల్సిన విధానాలపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తారు. ఆక్వాకల్చర్ స్టార్టప్స్ లో సుస్థిర అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందని చెప్పారు. చెన్నై ఫిక్కీ అడిషనల్ డైరక్టర్ రుబాన్ హాబ్డే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆక్వాకల్చర్ స్టార్టప్ లకు ఫిక్కీ సహకరిస్తుందని తెలిపారు. 70 మంది రైతులతో పాటు ఎన్ఎఫ్డీబీ, ఎంపెడా, ఎంఎస్ఎంఈ అధికారులు కూడా హాజరయ్యారు. సీఐఐ, ఫిక్కీ ప్రతినిధులు, పెట్టుబడిదారులు, స్టార్టప్ లు, ప్రొఫెసర్లు, ఫిషరీ విద్యార్థులు కూడా వచ్చారు. ప్యానెల్ డిస్కషన్లో కూడా పాల్గొన్నారు. ఐటీఎంయూ ప్రొఫెసర్ రవిశంకర్, ఐటీఎంయూ కో సైంటిస్ట్ పీకే పాటిల్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

- - ICAR-CIBA

www.mpeda.gov.in

There's no seafood as Irresistible as Indian Seafood

From the sparkling Indian seas comes the finest seafood in the world. Enjoy it in abundance throughout the year.

You haven't tasted the best seafood, if you haven't tasted Indian seafood.

The Marine Products Export Development Authority

(Ministry of Commerce & Industry, Government of India)

MPEDA House, Panampilly Avenue, Kochi - 682 036, Kerala, India

Phone: +91 484 2311979 Fax: +91 484 2313361 E-mail: ho@mpeda.gov.in